SIMULTANEOUSLY PUBLISHED FROM VIJAYAWADA & MADRAS

మరియు రోగనిరోధక శక్తిని సాధనా దాసన్ ... శివాసా మెడికల్ & ఫ్యాన్సీ వర్క్సు తెనాలి, గుంటూరు జిల్లా (ఎ. పి.)

ఆంధ్రపత్రిక

FOUNDER: DESODHARAKA K. NAGESWARA RAO

పండిత డి. గోపాలాచార్యులవారి అరుణా బాలప్రాశ స్త్రీల ఆరోగ్యానికి బిడ్డల పానికు 1898 నుండి ప్రసిద్ధి గాంచినది ఆయుర్వేదరసాయన ఫార్మసీ లిమిటెడ్ 100 జి.ఎన్.రోడ్, మద్రాసు-17

ఉదయం *** విజయవాడ సోమవారం 7—12—1970 Regd. H. No. 506 THE ANDHRA PATRIKA సంపుటి 57 సంచిక 243 6 పుటలు 12 పైసలు

ప్రజాస్వామ్య పక్షాలమధ్య ఎన్నికల పొత్తుకు ఎ.ఐ.సి.సి. ఆమోదం

పార్టీనాయకులతో చర్చలకు అధ్యక్షునకు అధికారం

గుజరాత్ యు.పి ప్రతినిధులతీవ్ర ప్రతిఘటన: సవరణలు ఓటమి

నెహ్రూనగర్, డిసెంబరు 6.

ఇతర ప్రజాస్వామిక పార్టీలతో "ఎన్నికల సర్దుబాట్లు, కలసి పని చేయడానికి పార్టీ అధ్యక్షుడు శ్రీ ఎస్. నిజలింగప్పకు అఖిల భారత కాంగ్రెసు (సంస్థా) సంఘం నేడు అధికారం ఇచ్చింది.

ప్రజాస్వామిక పక్షాలన్నీ సమైక్యంగా వ్యవహరించడానికి సాధ్యమైనంత ఎక్కువ అవగాహన పాటించే నిమిత్తం కాంగ్రెసు అధ్యక్షుడు తక్షణ చర్యలు తీసుకోవాలని నూరిస్తున్న అధికార రాజకీయ తీర్మానాన్ని సమావేశం ఆమోదించింది.

చేతులు ఎత్తి పద్ధతిపై తీర్మానాన్ని వోటింగ్‌కు పెట్టారు. తీర్మానానికి వ్యతిరేకంగా ఏడుగురు సభ్యులు మాత్రమే వోటు చేశారని, అత్యధిక సంఖ్యాకుల మద్దతుతో తీర్మానం గెల్చిందనీ, కాంగ్రెసు అధ్యక్షుడు ప్రకటించారు

గుజరాత్‌కు చెందిన ఇద్దరు మంత్రులు శ్రీయుతులు చిమన్‌లాల్ పటేల్, శ్రీ మనశ్శాంతిదాస్ షా, పార్లమెంటు సభ్యుడు శ్రీ అబ్దుల్ మజీదార్ తీర్మానానికి వ్యతిరేకంగా వోటు చేసిన ఏడుగురు సభ్యులలో ఉన్నారు.

అంతకు ముందు ముగ్గురు గుజరాత్ సభ్యులు స్వతంత్ర, జనసంఘం, కమ్యూనిస్టు పార్టీ, ముస్లింలీగ్‌లతో ఎన్నికల సర్దుబాట్లను వ్యతిరేకిస్తూ ప్రతిపాదించిన సవరణను వోటింగ్‌కు పెట్టగా అది వీగి పోయింది. సవరణకు అనుకూలంగా ఏడుగురు సభ్యులు వోటు చేశారని అధ్యక్షుడు లెక్కచేసి చెప్పారు.

అయితే ఆ అనంతరం శ్రీయుతులు నవల్ కిశోర్ యు. పి చిమన్‌లాల్ పటేల్ మా ట్లాడుతూ సవరణకు 16 మంది సభ్యుల మద్దతు లభించినట్లు తెల్పారు. ఉత్తరప్రదేశ్‌కు చెందిన తొమ్మిది మంది సభ్యులు, పశ్చిమ బెంగాల్‌కు చెందిన ముగ్గురు సభ్యులు గుజరాత్‌కు చెందిన ముగ్గురు సభ్యులు, హర్యానాకు చెందిన శ్రీ దార్ సవరణను బలపరచారని వారు వివరించారు.

ప్రజాస్వామ్యం, మతాతీత విధానం, సామ్యవాదాలలో విశ్వాసం ఉన్న పార్టీలతో మాత్రమే ఎన్నికల సర్దుబాట్లు, చేసుకోవాలని గుజరాత్ సభ్యులు తమ సవరణలలో సూచించారు. మిగిలిన 50 సవరణలను ఉప సంహరించుకోవడం జరిగింది.

సమైక్యతను పరిరక్షించవలసిందని తీర్మాన ప్రతిపాదకుడు శ్రీ మొరార్జీ దేశాయ్ చేసిన విజ్ఞప్తిని ఈ సభ్యులు నిర్లక్ష్యం చేశారు.

అధికార తీర్మానానికి వ్యతిరేకంగా ఎన్ని వోట్లు పడినా, కాంగ్రెసు సంస్థలో నిభిన్నాభిప్రాయాలుకలవని ప్రచారం చేస్తున్న వారిని ప్రోత్సహించినట్లు కాగలదని శ్రీదేశాయ్ అన్నారు.

పార్టీని నాయకులు పేర్కొన్న నైతిక విలువలకే కాక, ఆధ్యాత్మిక విలువలకు కూడా అంకితం చేస్తూ అధికార తీర్మానం ముసాయిదాకు చేయబడిన సవరణను మాత్రమే శ్రీ దేశాయ్ ఆమోదించారు. ఎ. ఐ. సి సి. కూడా దానిని ఆమోదించింది.

సభ్యుల అభ్యర్థనను పురస్కరించుకుని తీర్మానంపై ఒక గంటకు మారుగా, రెండు గంటల పాటు చర్చ జరిపేందుకు అనుమతిస్తున్నామని, తదుపరి శ్రీ మొరార్జీదేశాయ్ ప్రత్యుత్తరమిస్తారనీ ఈ ఉదయం సమావేశ ప్రారంభంలో శ్రీ నిజలింగప్ప తెల్పారు.

నేడు కొనసాగిన చర్చలో శ్రీయుతులు రసింగ్‌దేవర్మ, టి. వెంగళ్రాయన్ సహా పలువురు సభ్యులు తీర్మానాన్ని బలపరచారు. ఇతర పార్టీల సహకారంతో ప్రజాస్వామ్యాన్ని రక్షించేందుకు వీలైనంత ఎక్కువగా ప్రజల మద్దతు సమీకరించాలని వారు నొక్కి చెప్పారు.

శ్రీ చిమన్‌లాల్ పటేల్ తీర్మానాన్ని విమర్శిస్తూ, అడ్డదారులు, రాజకీయపు పెత్తులు, పార్టీని బలహీన పరుస్తాయని హెచ్చరిక చేశారు.

డా. రామ్ సుభగ్‌సింగ్ విమర్శనా ధోరణితో మాట్లాడుతూ, పార్టీ స్వశక్తిపై ఆధారపడి అధికారంలోకి రాగలిగే సమయమైనప్పుడు విడనాడ వలసిందిగా సాయుతులను కోరారు. తాను ఈ తీర్మానాన్ని వ్యతిరేకిం

ఎన్నికల పొత్తు "యుధిష్ఠిర" పాత్ర

నెహ్రూనగర్, డిసెంబరు 6:

నేడు ఎ. ఐ. సి. సి. (సంస్థా) సమావేశంలో ఒక సభ్యుడు స్వతంత్ర, జనసంఘం, బి. కె. డి., ఎస్. ఎస్. పి. పార్టీలు సంస్థా కాంగ్రెసుకు వలసురు పాండవ సోదరులు వంటివారని, అధికారంలో ఉన్న కపురవులతోపోరాడడానికి వారి సహాయం అవసరమని అన్నారు.

ఒరిస్సాకు చెందిన సభ్యుడు శ్రీ మల్లె ఈ ఉపమానం తీసుకు వచ్చారు. యుధిష్ఠిర పాత్ర నిర్వహించవద్దనీ, భీమార్జునులను గదా, ధనుస్సులను ప్రయోగించకుండా నివారించే ప్రయత్నం చేయవద్దనీ పార్టీలోని కొంతమంది మిత్రులకు ఆయన విజ్ఞప్తి చేశారు.

—:o:—

రాజకీయ తీర్మానం రూపొందించుటలో వీరేంద్రపాటిల్ పాత్ర

నెహ్రూనగర్, డిసెంబరు 6 : ఎన్నికలలో సర్దుబాట్లు గురించీ, సంయుక్తంగా వ్యవహరించుటకు సంబంధించిన ఏర్పాట్లు గురించీ నిన్న సంస్థా కాంగ్రెసు నాయకత్వం ఎ. ఐ. సి. సి. లో ప్రతిపాదించి నేడు ఆమోదించబడిన తీర్మానం విషయంలో, మైసూరు ముఖ్యమంత్రి శ్రీ వీరేంద్ర పాటిల్ ప్రధాన పాత్ర వహించారని తెలస్తోంది.

డిసెంబరు 3 వ ఢిల్లీలో కార్యవర్గం సమావేశంలో సమర్పించబడినముసాయిదా తీర్మానంలో, నాయకత్వం సమ్ముఖత వ్యక్తంచేసిన సంయుక్త

సుంగా 2 వ పేజీలో

నాయకత్వం పట్ట వైరాగ్యం

రాజకీయ తీర్మానంపై ఘనశ్యామ్‌లాల్ విమర్శ

నెహ్రూనగర్, డిసెంబర్ 6 : ఇతర ప్రజాస్వామ్య పక్షాలతో ఎన్నికల సర్దుబాట్లు, కార్యాచరణ ఏర్పాటు చేసుకోవడానికి పార్టీ అధ్యక్షుడు శ్రీ నిజలింగప్పకు అధికారమిస్తూ సంస్థా కాంగ్రెసు ఎ. ఐ. సి. సి. నేడు ఆమోదించిన పార్టీ రాజకీయ తీర్మానం పరి నాయకత్వంపట్ల బాధను నైరాశ్యాన్ని మాత్రమే ప్రతిఫలింప జేస్తున్నదని గుజరాత్‌కు చెందిన ఎ. ఐ. సి. సి. సభ్యుడు శ్రీ ఘనశ్యామ్‌లాల్ షా వెడెక్కడ అన్నారు.

ఇందిరాగాంధిని గద్దె నుంచి దింపాలన్న ఏకైక లక్ష్యంతో ఆ పార్టీ ఎన్నికల పొత్తుకు సిద్ధమైనదని ఆయన అన్నారు.

ఎ.ఐ.సి.సి.సమావేశం వాయిదా

నెహ్రూనగర్, డిసెంబరు 6: రెండు రోజులుగా ఇక్కడ జరిగిన అఖిల భారత కాంగ్రెసు సంఘం సమావేశాలు నేటి రాత్రి ముగిశాయి.

ఓట్లలెక్కింపుపై ఫిర్యాదు

నెహ్రూనగర్, డిసెంబరు 6 : స్వతంత్ర జనసంఘం, ముస్లింలీగ్, కమ్యూనిస్టులతో ఎన్నికల సర్దుబాట్లు చేసుకోవరాదని సంస్థా కాంగ్రెసు ఎ. ఐ. సి. సి.లో రాజకీయ తీర్మానం ప్రతిపాదించబడిన సవరణకు అనుకూలంగా అధ్యక్షుడు ప్రకటించినట్లు ఏడుగురు కాక 16 మంది సభ్యుల వోటు చేసినట్లు గుజరాత్ మంత్రి శ్రీ చిమన్‌లాల్ పటేల్, యు. పి. సభ్యుడు శ్రీ నవల్ కిశోర్ నేడు పేర్కొన్నారు.

వోట్ల లెక్కింపు, సరిగా జరుగలేదనీ, కొంత మంది యు. పి. సభ్యులు వోట్లను లెక్కింపు సమయంలో పరిగణకు తీసుకోలేదనీ శ్రీ నవల్‌కిశోర్ ఆరోపించారు.

సవరణకు అనుకూలంగా యు. పి. కి చెందిన శ్రీయుతులు శివనారాయన్, బన్సీలాల్ పాండే, గౌరీ శంకర్ రాయ్, రామకిషన్ శాస్త్రి, హెచ్. పి. సాహ, సురేష్ విక్రం సింగ్, శాంతిలాల్ పండారే, లక్ష్మీచంద్ ఆచార్య, నవల్ కిశోర్ వోటు చేసినట్లు ఆయన అన్నారు.

వీరు గాక సవరణకు అనుకూలంగా గుజరాత్, పశ్చిమ బెంగాల్‌కు చెందిన ముగ్గురేసి సభ్యులు. హర్యానా నుండి ఒక సభ్యుడువోటు చేసినట్లు ఆయన అన్నారు.

పోలింగులలో యిష్టాగోష్ఠిగా ప్రసంగిస్తూ శ్రీ నవల్‌కిశోర్ పై ప్రకటన చేసికొన్నిమిషాలతరువాత అధ్యక్షస్థానం నుండి శ్రీ నిజలింగప్ప ఒక ప్రకటన చేస్తూ సవరణకు కేవలం ఏడుగురే అనుకూలంగా వోటు చేశారని పునరుద్ఘాటించారు.

వోటింగ్ లెక్కల్లో కొంతతికమక పుట్టినట్లు కనపడుతున్నందున తాము తిరిగి లెక్కించి ప్రకటన చేస్తున్నట్లు శ్రీ నిజలింగప్ప అన్నారు.

—:o:—

సయోధ్యవాదులకే ఢిల్లీ సింహాసనం!

నెహ్రూనగర్, డిసెంబర్ 6 : సయోధ్య సాధకులు ఆశీర్వదించబడుదురుగాక! ఢిల్లీ సింహాసనం వారికే అభ్యమవుతుంది!

ఇతర ప్రజాస్వామిక పక్షాలతో ఎన్నికల సర్దుబాట్లు చేసుకోవాలని సూచిస్తూ ప్రస్తుతం ఎ. ఐ. సి. సి. (సంస్థా) ముందు ఉంచబడిన రాజకీయ తీర్మానం రూపొందడానికి పని చేసిన ప్రేరణలను వివరించడానికి శ్రీ ప్రభాకర్ పాటిల్ (పశ్చిమ బెంగాల్) డైరీలోని ఒక సుప్రసిద్ధ సూక్తిని ఉదహరిస్తూ శ్రీ పాటిల్ ఈ వ్యాఖ్య చేశారు.

అవకాశవాది పూరిత సయోధ్యల పట్ల శ్రీ పాటిల్ ఈ విధంగా తమ అసమ్మతి వ్యక్తం చేయగా, లోక్‌సభలోని సంస్థా కాంగ్రెసు ప్రధాన నవేతన్ శ్రీ శివనారాయణ రెండు కాంగ్రెసు పార్టీలు సమైక్యంగా కావాలన్న తమ ప్రకటనలను సమర్థించుకునేందుకు ఆ సూక్తి నే వినియోగించుకొని శాంతి సాధకులుభగవంతుని బిడ్డలుఅవిఅన్నారు.

—:o:—

కలకత్తా, డిసెంబరు 6 : ఇక్కడి నుంచి బొంబాయి, బయల్దేరిన ఎయిర్ ఇండియా బోయింగ్ విమానం యాంత్ర లోపం వల్ల, బయల్దేరి వెళ్లిన కొద్ది సేపటికే డమ్‌డమ్ విమానాశ్రయానికి తిరిగి వచ్చింది.

శ్రీమతి గాంధి ప్రభుత్వం ఆర్థిక విధానాల వైఫల్యం

ధరలపెరుగుదల, శాంతిభద్రతల పరిస్థితిక్షీణతకు ప్రధాని బాధ్యురాలు

ఎ.ఐ.సి.సి. లో ఆర్థికతీర్మానం ప్రతిపాదిస్తూ శ్రీ అశోక్ మెహతావిమర్శ

నెహ్రూనగర్, డిసెంబరు 6:

దేశంలో శాంతిభద్రతల పరిస్థితి క్షీణించడానికి ధరల పెరుగుదలకు ప్రధానమంత్రి బాధ్యురాలని, శ్రీమతి గాంధి ప్రభుత్వాన్ని గద్దె దింపాలని సంస్థా కాంగ్రెసు నాయకుడు శ్రీ అశోక్ మెహతా నేడు ఎ. ఐ. సి. సి. లో ఆర్థికతీర్మానాన్ని ప్రతిపాదిస్తూ విజ్ఞప్తి చేశారు. ఇది ఎంత త్వరగా జరిగితే అంత మంచిదని ఆయన అన్నారు.

శ్రీమతి గాంధి ఆర్థిక విధానాలు పూర్తి విఫలం చెందినట్లు ఋజువు అయిందని ఆయన అన్నారు. దేశంలో పారిశ్రామిక అశాంతి తీవ్ర సమస్యగా పరిణమించినదని, గత రెండేళ్లలో 2.70 కోట్ల పని దినాలు నష్టమై దేశానికి 130 కోట్ల రూపాయలు నష్టం సంభవించిందని ఆయన అన్నారు.

ప్రజలను విశ్వాసవంతులను చేసి, కేంద్రంలో ప్రస్తుత ప్రభుత్వం మార్పుకు అనుకూలంగా వారి అభిప్రాయాన్ని సేకరించడానికి ఎ. ఐ. సి. సి. సభ్యులందరూ దేశంలో అన్ని మూలలా పర్యటన జరపాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

సంస్థా కాంగ్రెస్ ఆమోదించిన తీర్మానం ప్రాధాన్యతను ప్రజలకు వారు వివరించాలని కూడా ఆయన కోరారు.

శ్రీమతి గాంధి దేశంలో పెద్ద వాణిజ్య సంస్థలను ప్రోత్సహిస్తున్నదని శ్రీ మెహతా ఆరోపిస్తూ, నేటి ఉత్పత్తుల ధరలు రోజు రోజుకు పెరిగిపోతున్నవని, పాలలు, ఫ్యాక్టరీలలోని ఇతర ఉత్పత్తులతో పోలిస్తే, ఆహార ధాన్యాలు ముఖ్యంగా గోధుమ, జొన్న, మొక్కజొన్నల ధరలు తగ్గుముఖంలో వున్నవని అన్నారు.

ప్రభుత్వోద్యోగులు, ఇతరుల కరువుభత్యం పెంచడంవల్ల ఉద్యోగులకు ఏమీ సహాయం చేకూరలేదని, ప్రభుత్వం ఖజానాపై భారం మాత్రం పెరిగిందని, అన్ని స్థాయిలలో ఉత్పత్తి పెంచడం, ధరల పెరుగుదలను అరికట్టడం ఈ సమస్యకు పరిష్కారమార్గమని ఆయన అన్నారు.

ఉప్పు, కిరసనాయిలు, వంటి నిత్యావసర వస్తువుల ధరలు అదుపు లేకుండా పెరగడానికి అనుమతిస్తున్న పరిస్థితి చూస్తే తనకు విచారం కలుగుతోందని ఆయన అన్నారు. ఇటువంటి నిత్యావసర వస్తువులు చౌకగా లభ్యం కావాలని ఎప్పుడూ పోరాడే మహాత్మాగాంధి ఈ పరిస్థితి చూసివుంటే ఎంతో బాధపడి వుండేవారన్నారు.

రైతులు కష్టపడి ఉత్పత్తి పెంచారని, కాని వారి ఉత్పత్తికి తగిన ప్రతిఫలం వారికి లభించడంలేదని, ప్రభుత్వంనుంచి కూడా వారికి ఎలాంటి ప్రోత్సాహం లభించడంలేదని ఆయన అన్నారు.

ఆహారోత్పత్తి పెంపుదలకు ముఖ్యమైన విత్తనాలువంటివి తగినంతగా అభివృద్ధి కావడంలేదని, లభ్యమయేది చిన్నదిగా వున్నా, దాని ధర అధికంగా వుంటోందని ఆయన చెప్పారు.

ప్రభుత్వం దిగుమతి విధానాన్ని ఆలోచిస్తూ దిగుమతులను విరుత్పాదనకు బదులు ప్రోత్సహించడం జరుగుతోందన్నారు. పెట్రోలియం, దాని ఉత్పత్తి దిగుమతి ఏటా 130 కోట్ల రూపాయలకు మించిన దన్నారు.

శ్రీమతి గాంధి అనుసరిస్తున్న విధానాలు కార్యక్రమాలు దేశంలో సోషలిజం తేవడానికి చేసే ప్రకటనలకు విరుద్ధమని మెహతా అన్నారు.

ఆర్థిక తీర్మానాన్ని శ్రీ పి. సి. సేఠి బలపరుస్తూ, దేశంలో క్లిష్టమైన పరిస్థితిని వివరించడానికి కేంద్రప్రభుత్వం సాహసవంతమైన చర్యలు తీసుకోలేదని ఆరోపించారు.

సాహసవంతమైన నిర్ణయం బలహీనమైన ప్రభుత్వం తీసుకోగలదని పటిష్టమైన స్థానంలో వెంకట్రావ్ అన్నారు.

నిరుద్యోగ సమస్య నానాటికీ తీవ్రమవుతున్న విషయాన్ని గురించి ఆయన ప్రస్తావిస్తూ పెక్కు ఫ్యాక్టరీలు, మిల్లులు మూసివేయబడిన కారణంగా తమ రాష్ట్రంలో (పశ్చిమ బెంగాల్) ఉద్యోగాలలో వున్నవారు బయటకు నెట్టివేయబడుతున్నారన్నారు.

సోషలిస్టు దేశంలో ఉద్యోగం పొందడం ప్రజాహక్కుఅని, వారికి ఉద్యోగాలు కల్పించడం ప్రభుత్వం బాధ్యతఅని ఆయన అన్నారు.

ఈ ఆర్థిక తీర్మానం ఆర్థిక రంగంలో వాస్తవ పరిస్థితిని ప్రజల ముందు ఉంచుతుందన్నారు.

శ్రీ బిజుభూషన్‌మిశ్రా (యు.) తీర్మానాన్ని బలపరుస్తూ, కేంద్రం సహకార కోటాయింపుకు సంబంధించిఇంతవరకు ఉత్తర ప్రదేశ్‌పట్ల కేంద్ర ప్రభుత్వం సవతి ప్రేమ చూపుతున్నదని ఆరోపించారు.

ఆర్థిక ప్రగతికి కేంద్రంలోగాని, రాష్ట్రాలలోగాని సుస్థిర ప్రభుత్వం అవసరమైనదనీ మైసూరు ముఖ్యమంత్రి శ్రీ వీరేంద్రపాటిల్ గట్టిగా కోరారు.

పెరుగు తున్న నిరుద్యోగ సమస్య ప్రమాదంగా పరిణమించినదని అందువల్ల ఈ సమస్యను శీఘ్రంగా పరిష్కరించేయం తీవ్రంగా ఆలోచించాలని ఆయన అన్నారు.

భారత్‌లో సహజ వనరులు సమృద్ధిగా వున్నా ప్రజలు బీదవారుకావడం వాస్తవమని, దేశంలో దారిద్ర్య నిర్మూలనకు సమసమాజ సంపదను సత్వరంగా ఉపయోగంలోకి తీసుకోవాలని శ్రీ పాటిల్ అన్నారు.

కేంద్ర ప్రభుత్వోద్యోగుల కరువు భత్యం పెరగడం, తత్ఫలితంగా ధరలు పెరగడం ఒక విషవలయం వలె వున్నదని, దీనిని గురించి తీవ్రంగా ఆలోచించాలని కూడా ఆయన కోరారు.

తమ రాష్ట్రంలో ప్రభుత్వ ఖజానాకు 40 శాతం ప్రభుత్వ సిబ్బంది వేతనాల కరువుభత్యానికే ఖర్చు అవుతుందన్నారు.

కరువు భత్యం పెంచుతూ పోతు ఈ విధానం కొనసాగితే, మొత్తం ప్రభుత్వాధికారులు ఉద్యోగులకు పంచిపెట్టడానికే సరిపోతుందన్నభయాన్ని ఆయన వ్యక్తం చేశారు.

నిరుద్యోగ సమస్య పరిష్కారానికి సత్వ

సుంగా 2 పేజీలో

సంస్థా కాంగ్రెసులో చీలికలకు: అధికారపక్షం కుట్రలు

ఎ. ఐ. సి. సి. సమావేశంలో శ్రీ కామరాజు నిశిత విమర్శ

నెహ్రూనగర్, డిసెంబరు 6:

అధికారంలో వున్న పార్టీ తమ పార్టీలో విభేదాలను తెచ్చిపెట్టుటకు ప్రయత్నిస్తున్నదని, సంస్థా కాంగ్రెసు నాయకుడు శ్రీ కె. కామరాజ్ నేడు నిశితంగా విమర్శించారు

కేంద్రప్రభుత్వం, పార్టీ కూడా ఇప్పటికే బలహీనంగా వుండటం చేతను సంస్థాకాంగ్రెస్ తదితర ప్రజాస్వామిక పార్టీల ఎన్నికల పొత్తుకు సంబంధించిన ఏర్పాట్లు సూటిగా తామే మరీ బలహీనం అవటం నిశ్చయంలనే భయం చేతను, నారు—తమను వ్యతిరేకిస్తున్న వారు—ఆ విధంగా ప్రయత్నం చేస్తున్నారని, శ్రీ కామరాజు చెప్పారు.

ఎ. ఐ. సి. సి. సమావేశంలో ఆర్థిక తీర్మానం పై మాట్లాడుతూ, ఆయన యింకా యిలా ప్రసంగించారు.

అంతకుముందు సమావేశంలో ఆమోదించబడిన రాజకీయ తీర్మానంలోని ఎన్నికల ఏర్పాట్ల ప్రాధాన్యత గురించి వివరిస్తూ ప్రజాస్వామ్యంలో విశ్వాసంవున్న ప్రతివారు కూడా, దేశంలో ప్రజాస్వామ్యానికి ముప్పు ఏర్పడినప్పుడు సన్నిహితం కావాలని అన్నారు.

ఆయన తమిళంలో మాట్లాడుతూ రాజకీయ తీర్మానంపై చర్చలో తీవ్రవిభేదాభిప్రాయాలు వెల్లడిఅయినప్పటికీ, ఆ తీర్మానమును, అందలి ప్రధాన లక్ష్యమును, ఎ. ఐ. సి. సి. స్థూలంగా అంగీకరించింది అన్నారు.

ఈ విభేదాలను మనకు వ్యతిరేకులయినవారు కల్పించటానికి కుటిలంగా ప్రయత్నిస్తున్నారు అని ఆయన అన్నారు.

ప్రజాస్వామిక పక్షంలో అభిప్రాయ భేదాలు వాంఛనీయమే, అనవసరంకూడా, అయితే ఒక నిర్ణయం అంటూ తీసుకోవటం జరిగాక, దాన్ని అందరూ హృదయ పూర్వకంగా అమలు చేయవలసి వుంటుంది.

తీర్మానాన్ని అమలుచేయుటలో మనం అందరం కలసి వ్యవహరించగలమని ఆశిస్తున్నామని ఆయన అన్నారు.

రాజకీయ తీర్మానమును కార్యవర్గం జాగ్రత్తగా పరిశీలించి తయారు చేసింది. ప్రస్తుతం వున్న కీలకమైన సమస్యలను పరిశీలించిన మీదట దాన్ని తయారు చేయడం జరిగింది.

ఎన్నికలకు సిద్ధం కావలసిందని ఆయన పార్టీవాదులకు విజ్ఞప్తి చేశారు. మధ్యంతర ఎన్నికలు లేక పోయినా, 1972 సార్వత్రిక ఎన్నికలను ఎవరూ నాలుగు దాటి వేయలేరు అని ఆయన అన్నారు.

ఆర్థిక తీర్మానం గురించి శ్రీ కామరాజ ప్రస్తావిస్తూ, దేశానికి కావలసింది, కొన్ని సోషలిస్టు ఎజెండాలు కాపు చిత్తశుద్ధితో కూడిన చర్యలు అని ఆయన అన్నారు.

సూటరు, గ్యాస్‌సవుల ఉత్పత్తికి ఆల్విన్స్ సంస్థ యోచన

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, డిసెంబరు 6: హైదరాబాద్ లోని ప్రముఖ ఇంజనీరింగ్‌సంస్థ, ఆల్విన్‌సంస్థ సర్క్యులేటర్‌లను, గ్యాస్‌స్టవ్‌లను ఉత్పత్తి చేసే విషయం తీవ్రంగా పరిశీలిస్తున్నట్లు తెలుస్తోంది.

గుజరాత్, బీహార్ ముఖ్యమంత్రులతోపాటు భారతీయచమురుసంస్థ (ఐ.ఒ.సి.—ఇండియన్ ఆయిల్ కంపెనీ)కు చెందిన చమురు శుద్ధి కర్మాగారాలకు లేదా ఆల్విన్ పెట్రోల్ పర్యాక్స్ కంపెనీ లోకు ప్రస్తుతం సుమారు 600 లిక్విడ్ పెట్రోలియం గ్యాస్ సిలెండరులను సప్లయ్ చేస్తున్నది.

ఎస్సా, ఐ. ఓ. సి., బర్మాషెల్, కాల్టెక్స్ అనే తరి కంపెనీలు సంటూడుకాలో లేగా సిలెండర్‌లతో పెట్రోలియం గ్యాస్‌ను సరఫరా చేస్తున్నవి. రిఫ్రిజిరేటర్‌లను రోజుకు సుమారు 100 చొప్పున ఉత్పత్తి చేయుటకు ఉపయోగిస్తున్నది. రిఫ్రిజిరేటర్‌ల అమ్మకాలను పెంచాలనుకుంటే పోటీకాంటం పట్టిగా నిలిచి చేస్తున్నది.

సంస్థ—ఫిల్ట్రాన్స్‌పోర్టు యూటిలైజేషన్ అథారిటీ—ఆర్డరు పై సుమారు 10 డబుల్ డెక్ బాడీలను మ్యాథిల్లీకి పంపించటంజరిగింది.

ఒకటిపంట డబుల్‌డెక్ బాడీలు ఒక్కొక్కటి 1నర లక్షల రూపాయలవుతుంది. 120 మంది కూర్చునుటకు వీలుంటుంది.

ఈ డబుల్‌డెక్ బాడీలో డ్రయివరు క్యాబిన్ ప్రధాన భాగానికి వేరుగా వుంటుంది. అందు జోసెమాంటు అనేక పరీక్షలు చేసిచూస్తారు.

బాల నటులు కావలసిరు

M/S శేషు మూవీస్ (మద్రాసు) వారు నిర్మించనున్న సాంఘిక చిత్రంలో నటించుటకు 10, 12 సంవత్సరముల వయస్సుగల అందమైన బాల నటులు కావలెను. ఉత్సాహం వున్నవారు స్వయంగా ఇంటర్వ్యూకు రావచ్చును. ఇంటర్వ్యూలు నవంబరు 11 తేదీవరకూ జరుపబడుతాయి.

ఇంటర్వ్యూ స్థలం:

రూం నెం. 211 హోటల్ మనోరమ, విజయవాడ

శేషు మూ[illegible] మద్రాసు — 17

ప్రజాస్వామ్య పక్షాలతో ఎన్నికల పొత్తు లక్ష్యాలు

సభ్యుల విమర్శలకు మొరార్జీ సమాధానం

నెహ్రూనగర్, డిసెంబరు 6

కేంద్రంలో ప్రస్తుతం అధికారంలోవున్న వారు వచ్చే సార్వత్రికి ఎన్నికల అనంతరం కూడా మళ్ళీ పదవులలో కొనసాగి "మంత్రి అణగద్రొక్కి కుండా" నిరోధించేందుకు ఇతర ప్రజాస్వామ్య పక్షాలతో ఎన్నికల సర్దుబాట్లు, కలసికట్టుగా పని చేసే ఏర్పాట్లు చేసుకోవడం అవసరమని సంస్థాకాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ మొరార్జీదేశాయ్ ప్రకటించారు.

రాజకీయ పరిస్థితి పై ఎ. ఐ. సి. సి. లో 9 గంటలపాటు జరిగిన చర్చకు ఆయన బదులు చెబుతూ, సంస్థా కాంగ్రెస్ కట్టుబడి వున్న మత ప్రమేయ లేని విధానాలు, సోషలిజం, జాతీయతత్వం, సంబంధ విధానాల విషయంలో రాజీ లేకుండా జనసంఘం, స్వతంత్ర పార్టీలతో పొత్తు కుదుర్చుకోవడం సాధ్యమన్నారు.

మన విధానాలు, కార్యక్రమాలను ప్రస్తావిస్తూ ఈ ఏడాది జూన్‌లో ఎ. ఐ. సి. సి. చేసిన తీర్మానాన్ని ఈ పార్టీలు ఆమోదించినవని అందువల్ల వీటితో తగాదా అవసరం లేదని ఆయన అన్నారు.

ఈ ఎన్నికల సర్దుబాట్లు, జనసంఘం, స్వతంత్ర పార్టీలకు మాత్రమే పరిమితం కాదని శ్రీ దేశాయ్ హామీ ఇచ్చారు.

కమ్యూనిస్టులు, మన దేశ విభజనకు కారకులైన ముస్లిం లీగ్ పార్టీల సహాయంతో ప్రస్తుతం అధికారంలో వున్న వారినితొలగించేందుకు వీలుగా, ప్రజాస్వామ్య రక్షణకోసం పాటుపడేందుకుముందుకువచ్చే పార్టీలతోనైనా చేతులు కలపడానికి సంస్థా కాంగ్రెస్ సిద్ధంగా వున్నదని ఆయన ప్రకటించారు.

ఈ ఎన్నికల సర్దుబాట్లు, ఏర్పాట్లు ఏ విధంగా వుండాలన్న విషయమై దాని స్వరూపాన్ని రూపొందించడానికి ఇంకా ప్రయత్నం జరుగుతోందనీ, అందువల్ల ఇది కూటమి రూపంలో వుంటుందా, సర్దుబాటిదంగానా అన్న విషయం తీర్మానంలో చెప్పడం సాధ్యం కాలేదని ఆయన అన్నారు.

సంస్థా కాంగ్రెస్ అధ్యక్షుడు పాంపాటు చేయుబోరు కనుక, ఆయన కంటే సంస్థవల్ల అధిక నిదేయత కలవారు వుండరు కనుక, అధ్యక్షునికి ఈ విషయంలో పూర్తి అధికారం ఇచ్చినప్పటికీ ఒకే వ్యక్తి ద్వారా మాత్రం ఈ ఏర్పాట్లు జరగవని ఆయన చెప్పారు.

"ఏవైనా ఈ ఏర్పాట్లు తప్పు అని భావించి బయటకు వెళ్లి పోగోరితే, వారి స్వేచ్ఛపై చర్యలను సంస్థ సరితం నిషేధించగలదనే నేను చెప్పగలను;; అని ఆయన పేర్కొన్నారు. పార్టీలోనే వుండి ఈ చర్యపై ఎ. ఐ. సి. సి. నిర్ణయాన్ని వ్యతిరేకించే వారిపై క్రమ శిక్షణ చర్య తీసుకోవడం జరగలదని ఆయన స్పష్టం చేశారు.

ఈ పొత్తును గురించి ఒత్తిడి చేసేవారు అవకాశవాదులని తిరిగి అధికారంలోకి రావాలన్న ఉద్దేశ్యం మాత్రం నేడు వారని కొందరు ఎ. ఐ. సి. సి. సభ్యులు సూచించారు.

ఈ పొత్తు లక్ష్యాలు గురించి శ్రీ మొరార్జీ వివరం వ్యక్తం చేస్తూ, "మనం బయటనే ఉండి, కేంద్రంలో ప్రస్తుత ప్రభుత్వం కొనసాగడానికి అనువతిస్తే, విద్రోహ శక్తులను ఈ దేశం అదుపులో పెట్టగలదా? అని ప్రశ్నించారు.

"ఒకటి రెండు రాష్ట్రాలలో మనం పటిష్టంగా వున్నామని అనుకున్నంతమాత్రాన చాలదు. కేంద్ర ప్రభుత్వం ప్రస్తుతంఅధికారంలో వున్న వారి చేతులలోనే కొనసాగితే ఆ ఒకటి, రెండు రాష్ట్రాలను కూడా దేవుడే రక్షించాలి. గత కొద్ది నాళ్లల్లో వారికి ఈ విషయమై కొంత అనుభవం కలిగింది. కాని దానిని వారు విస్మరిస్తున్నారు" అని శ్రీ దేశాయ్ అన్నారు.

ఒక రాష్ట్రాన్ని తాము పూర్తిగా వ్యతిరేకించే పనిని చేయవలసిందిగా ఒత్తిడి చేయడం సాధ్యమని పార్టీ నాయకత్వం అనుకోవడం లేదని, రాష్ట్ర విభాగాలు ఇందులో భాగస్వాములు కావాలని ఆయన అన్నారు. అంటే రాష్ట్ర విభాగాలు లెక్కకు సమానం కాని, వాటిలోని వ్యక్తులు కాదనికూడా ఆయన స్పష్టం చేశారు.

ఈ ఎన్నికల సర్దుబాట్లు ప్రయత్నాల పై విమర్శలను గురించి శ్రీ మొరార్జీ ప్రస్తావిస్తూ, మిమ్మల్ని పాడు చేయాలని ప్రయత్నించే వారు నీరు తప్పు చేస్తున్నట్లు చెబుతున్నప్పుడు నీరు చేసేది ఏ కుమేమన్న గట్టి అభిప్రాయం అలవరచుకోవడం ఉత్తమమైన విధానమని సభ్యులకు సలహా చారు

ఆయన ఇంకావలె అన్నారు. "మనం సూత్రాల విషయంలో రాజీ పడుతున్నామన్నది ఒక ఆరోపణ. మనం విడనాడిన సూత్రాలేమిటో

వాయిదా చెల్లింపుల ట్రాన్సిస్టర్

(పూచీతో సహా)

బిన్నీ మార్కు 6

3 బ్యాండ్ ఆల్‌వేవ్స్ పోర్టబుల్ ట్రాన్సిస్టర్ రు. 165. నెలకు 10 వంతున చెల్లించి పొందవచ్చును. ప్రతిగ్రామము లేక పట్టణము నకు పంపవచ్చును. ఇంగ్లీషులో వేడి వ్రాయండి.

Janta Sales o (A. P)
21/43, Shakthinagar, Delhi-7.

లాటరీ టిక్కెట్లు

లక్కీతాటరీటిక్కెట్లు కొని రు27,50,000 గెలవండి. రాజస్థాన్ 1వ ప్రైజు రు.10 లక్షలు [8 సీరీస్] హర్యానా 1వ ప్రైజు రు.10 లక్షలు [5 సీరీస్] ఉత్తరప్రదేశ్ 1వ ప్రైజు రు 7½ లక్షలు [3 సీరీస్] ఒకటిక్కెట్టు వెల రు.1/- పోస్టేజి అదనం. అన్ని రాష్ట్రముల టిక్కెట్లు అన్ని 35 టిక్కెట్ల సెట్టు రు.35 రిజిస్టేషన్ వార్జీలుఉచితం. ఎంబేసీపోస్టల్ ఆర్డరుకంటండి

Pramila Agency 4 Kuppu Muthu Mudalist, Triplicane, Madras-5

కృతజ్ఞతలు

శ్రీమతి & శ్రీ తత్వరావాక వేణుగోపాల్‌రెడ్డి పంచాయితి సమితి అధ్యక్షులు. సత్యవేడు, (తూర్పుగోదావరి జిల్లా.)

మా కుమారుడు చిరంజీవి ఇ. ప్రభాకర రెడ్డికి, చిరంజీవి వైజయంతికి తేది 3 డిశంబరు 70 న శ్రీ బాలాజీకళ్యాణ మంటపం, మద్రాసునందు జరిగిన వివాహమహోత్సవ మునకు విచ్చేసినవారికి, మరియు ఆంధ్రతులను శుభాకాంక్షలు పంపిన ప్రముఖులకు, బంధు మిత్రులకు మా హృదయ పూర్వక కృతజ్ఞతాభివందనములు తెల్పుచున్నాము.

ఇ. వేణుగోపాల్ రెడ్డి

ఆంధ్రదాసీ స్కూల్ కాలేజి IV కోర్సు

M. P. No. 3680/1/70
Suit No. 5304/1970

వాది పిటిషనర్: పి. రంగాచారి
ప్రతివాది / రెస్పాండెంట్: కె. శేషయ్య, కె. శేషయ్య, ఎలెక్ట్రానిక్ కార్పొరేషన్ ఇండియా, హైదరాబాదు—40(ఎ.పి.)

ఐ. ఐ. టి. మద్రాసు నీకు చెల్లించవలసి ఉన్నది రు. 2000/— ల నుండి రు.807 మరియు ఖర్చులు జడ్జిమెంటుకు ముందే అడ్జస్ట్‌మెంటు చేయుటకై దాఖలు చేయు పిన పై దరఖాస్తు మరియు దావా తేది 5—12—1970 ఉదయం 11 గంట లకు వాయిదా వేయబడియున్నది. ఆ నాడు కోర్టుకు హాజరుకానియెడల, ఆటాచ్ మెంటు పూర్తి అధికారం గలదిగా భావించి తగిన డిక్రీ ఉత్తర్వులు జారీచేయబడును.

కె. శ్రీనివాసరావు,
పిటిషనర్ తరపు అడ్వకేటు

ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఎలెక్ట్రిసిటీ బోర్డు

O. P. 119/70

పిటిషనరు: తాటికొండ సన్యాసమ్మ.

యీ వెంబరులో జనిపోయిన తాటికొండ వీరరావు, తండ్రి రాజారావు గార్కి (Insurance Corporation వారి నష్టపరిహారమునకు సంబంధించిన పై కం రు. 22,841—90 పైనలకు పిటిషనరు పేర Succession Certificate ఇప్పించవలసినదిగా కోరుచూ పై నెంబరు పిటిషను దాఖలుచేసియున్నారు. సదరు పిటిషను పై 6—12—70 దీకి వాయిదా అయివున్నది. అందునుగురించి ఎవరికైన ఆక్షేపణ వున్నను పై వాయిదా తేదినగల 11 గంట లకు పై కోర్టువారియెదుట హాజరయి తెలియ చేయవలెనని యిందుమూలముగా తెలియ చేయడమైనది.

వి. వి. ఆర్ సాంబమూర్తి అండ్ ఎమ్ కె శేషతారామయ్య,
పిటిషనరు తరపు అడ్వకేట్సు

లాటరీ టిక్కెట్లు

రంజిత్పూర్ పొన్నులో తమిళనాడు లాటరీ 5 సీరీస్‌ల టిక్కెట్లకు రు. 6.50 సింగిల్ 25 నెంబర్లకు 50 టిక్కెట్లు ఒకరికి రు. 2—75. వివరములకు వ్రాయండి. శ్రీ వినాయక ఏజెన్సీ, 794, కిట్టప్ప వర్మ్వారం, తంజావూరు—1. తమిళనాడు.

కనబడుటలేదు

మట్టపర్తి రామచంద్రరావు. వయస్సు 42 సం. బు. నిరువు రంగు. బలముగాను, పుష్టిగాను, తొందర నడక కలిగివుండును. ఎడమచేతికి పొడిలేని పుంగరము గలదు. ఈయన ఆచూకి తెలిపినవారికి తగిన బహుమతి యివ్వగలము—మట్టపర్తి గోపాలకృష్ణ, పట్టాభిలంక, అంజాజీపేట, అమలాపురం తాలూకా, (తూ. గో. జిల్లా)

లాటరీ టిక్కెట్లు

నూతన సంవత్సర బంపర్ ప్రయిజులు. రాజస్థాన్ బంపర్ ప్రయిజు 10 లక్షలు (8 సీరీస్) హరియానా బంపర్ ప్రయిజు 10 లక్షలు (5 సీరీస్) యు. పి. బంపర్ ప్రయిజు 7½ లక్షలు 3 సీరీస్) యింకా మా వద్ద అన్ని రాష్ట్రముల లాటరీ టిక్కెట్లు దొరుకును. 1 టిక్కెట్లు రు. 1, పోస్టేజి అదనం. అన్ని రాష్ట్రములు చేరి 15 టిక్కెట్లు రు. 15 పోస్టేజి ఉచితం. M.O పంపండి. జైన్‌లాటరీ ఏజన్సీ, మెయిన్‌రోడ్డు, భీమవరం, ప.గో. జిల్లా.

ఇడుపులపాడు గ్రామపంచాయితీ

టెండరు నోటీసు

చీరాల తాలూకా ఇడుపులపాడు గ్రామ పంచాయితి ఈ దిగువనదహరించిన పనులకు సీల్డు టెండర్లు 14—12—70 తేదీ సాయం త్రము 4 గం. వరకు తీసికొనబడును. అదే రోజు సాయంత్రము 4—30గం. ఆప్రతికి హాజరయిన టెండరుదార్ల సమక్షమున తెరువ బడును. ఇతర వివరములు ఆఫీసు పనివేళలు వేళలందు తెలిసికొనవచ్చును.

పని వివరము: ఊరచెరువుకట్ట రిపేరు చేయుట ఇడుపులపాడు.)

ఎస్టిమేటు మొత్తం: రు. 4,000—00
వెల్లించవలసిన డిపాజిట్టు: రు. 200—00

ఎ. ఏముద్రాలు,
ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు,
గ్రామపంచాయితి, ఇడుపులపాడు.

ఆంధ్రప్రదేశ్

స్టేట్ ఎలెక్ట్రిసిటీ బోర్డు

లోయర్ సీలేరు హైడ్రోఎలెక్ట్రిక్ స్కీము

టెండరు నోటీసు

గడువు పొడిగింపు

Proceedings No OLS-1/F80/1122/70 of 28—11—70

పెన్‌స్టాక్ (గ్రేడింగ్ మరియు పెన్‌స్టాక్ టన్నెల్స్, ప్రెషర్ షాఫ్ట్ తదితరము పని లకుగాను 6—10—70 తేదితో గల ప్రాసీడింగ్స్ నెం ఎల్ ఎస్-1/ఎఫ్ 80/1112/70 దరిమిలా 26—10—70 తేదితో గల ప్రాసీడింగ్స్ నెం ఎ ఎల్ ఎస్—1/ఎఫ్ 80/1255/70లో గడువు పొడిగించబడి యున్న టెండరు నోటీసుకు సంబంధించి ఈ క్రింది సవరణ చేయడమైనది.

టెండర్లు స్వీకరించుటకు ఆఖరు తేది 21—12—1970 సా. 3 గంటల వరకు పొడిగించబడినది.

టెండర్లు అదేరోజు సా. 4 గంటలకు తెరువబడును.

ఇతర అన్ని నిబంధనలో ఎట్టి మార్పులేదు.

చీఫ్ ఇంజినీర్ (సివిల్)
ఏ. పి. ఎస్. ఇ. బోర్డు,
విద్యుత్ సౌధ,
హైదరాబాద్—4.

సంయుక్తత్వంలో సైన్యం: రాజకీయవ్యూహంలో తప్పులు

రాంసుభాగ్‌సింగ్ నిశిత విమర్శ: పార్టీ బలం తక్కువగా లేదని వివరణ

జవహర్‌లాల్ నెహ్రూ నగరు, లక్నో డిశంబరు 6:

సంస్థా కాంగ్రెసు నాయకత్వం సైనికాన్యానిక లోనవుతుం డడం, ఇతరుల మద్దతు లేనిదే పార్టీకి మనుగడే లేదని భావించడం తనకు ఆశ్చర్యం కలిగిస్తోందని లోక్‌సభలోని ప్రతిపక్ష నాయకుడు డాక్టర్ రాంసుభాగ్‌సింగ్ నేడిక్కడ అన్నారు.

నాయకుల పక్షాన ఇలాంటి అధైర్యానికి కారణం కన్పించడం లేదని ఆయన అన్నారు.

అఖిల భారత సంస్థా కాంగ్రెసు సంఘం సమావేశంలో రాజకీయ తీర్మానంపై రెండవ రోజుగా నేడు జరిగిన చర్చలో డాక్టర్ రామ్ సుభగ్‌సింగ్ పాల్గొన్నారు.

సంస్థా కాంగ్రెసు పార్టీ ఇప్పుడు మూడు రాష్ట్రాలలో అధికారంలో ఉన్నదని యీ మూడు రాష్ట్రాలలోని మొత్తం జనాభా 16 నుంచి 17 కోట్ల వరకు ఉంటారని, కాగా కొత్త కాంగ్రెసు 12 లేదా 13 కోట్ల మంది ప్రజలపైనే పరిపాలన సాగిస్తున్నదని ఆయన పేర్కొన్నారు.

పార్టీ కొంత మంది నాయకులు భావిస్తున్నట్లు దుర్బలంగాలేదు. శక్తిమంతంగా ఉన్నది. ఈ విషయాన్ని పార్టీవాదులుగుర్తించాలి. అని ఆయన గట్టిగా విజ్ఞప్తి చేశారు.

పరిస్థితిని సరిగ్గా మదింపు చేయడానికి, విధానాలను, కార్యక్రమాలను రూపొందించుకొనడానికి ఈ టర్నింపు చాలా ముఖ్యమని ఆయన అన్నారు.

పార్టీ విధానాలను, సిద్ధాంతాలను దుర్వినియోగం చేయడానికి ఎవరు ఎక్కడ ప్రయత్నం చేసినా సహించడం జరుగబోదని ఆయన హెచ్చరించారు. నిర్దిష్టమయిన సమస్యల పరిష్కారానికి రోపాదించిన పద్ధతులో ఇతరుల నుంచి పద్ధతు పొర్వదాయకం కాగలదని ఆయన అన్నారు.

అయితే పార్టీకి అత్యంత ముఖ్యమయిన, నిలువయిన దానికి పక్షం వాటిల్లే రీతిలో ఇది జరగరాదని ఆయన చెప్పారు.

కాంగ్రెస్ సంస్థ అనేది ఏ ఒక్క వ్యక్తి ఆస్తికాదని నాయకత్వాన్ని తాను హెచ్చరించ దలచుకొన్నానని ఆయన అన్నారు. అది నిజరికయినా చెందినట్లయితే దేశ వ్యాప్తంగా ఉన్న కాంగ్రెస్ కార్యకర్తలందరికీ చెందినదని ఆయన చెప్పారు.

విమర్శలను సహించలేనివారు, విమర్శకులను పార్టీ నుంచి వెళ్లిపోమనిందిగా తరచూ కోరే వారు ఈ సంగతిని గుర్తుంచుకోవాలని ఆయన చెప్పారు. విమర్శకులు వెళ్లిపోవాలని చెప్పేవారు తామే పార్టీ నుంచి నిష్క్రమించడం మంచి పద్ధతి అని ఆయన అన్నారు.

రాజభరణాల రద్దు సమస్యపై పార్టీ నిర్వహించిన పాత్రను కూడా డాక్టర్ రామ్‌సుభాగ్ సింగ్ విశితంగా విమర్శించారు పార్టీ తన విధానాల నుంచి దూరం మవుతోందనడానికి ఇదొక విదర్శనమని ఆయన చెప్పారు.

డాక్టర్ సింగ్ తన ప్రసంగంలోని మిగిలిన భాగమంతా ప్రధాన మంత్రి విధానాలను గట్టిగా సమర్థించడానికి బీదరికం, నిరుద్యోగం, సంపద, ఆర్థిక వ్యత్యాసాల నిర్మూలనకు సత్వరచర్యలు తీసుకోవలసిందిగా సంస్థా కాంగ్రెసు ప్రభుత్వాలను కోరడానికి వినియోగించారు.

కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న ఇతరుల చెప్పుచేతుల్లో, ఉండే విదేశాంగ విధానం వల్ల భారతదేశం ప్రతిష్ఠ ప్రపంచం దృష్టిలో దిగజారిపోయినదని ఆయన అన్నారు.

దేశంలో, 1942 ఉద్యమాన్ని వెన్నుపోటు పొడిచిన శక్తులతో చేతులు కలపడం ద్వారా కొత్త కాంగ్రెస్ నాయకత్వం నకు తామగా అప్రతిష్ఠను తెచ్చుకున్నదన్నారు.

కేంద్ర ప్రభుత్వం ఒక రాష్ట్రానికి,మరొక రాష్ట్రానికి మధ్య వివక్ష చూపుతున్నదని, ప్రత్యేక సహాయం పేరుతో డి. ఎం. కె. ప్రభుత్వానికి కేంద్రం 21 కోట్ల రూపాయల బంధాన్ని ఇచ్చినదని, యు. పి. వంటి నిరంతర దుర్భిక్షపీడిత రాష్ట్రాలకు సహాయాన్ని మాత్రం తిరస్కరిస్తున్నదని ఆయన పేర్కొన్నారు.

కొత్త కాంగ్రెసు నాయకత్వం ఒత్తిడులకు, సవాళ్లకు ఏకాకిగా నిలబడి తట్టుకొనుం దుకు బి. జె. డి. నాయకుడు, మాజీ ముఖ్య మంత్రి అయిన శ్రీ బిజూపట్నాయక్‌ను డాక్టర్ రామ్ సుభాగ్‌సింగ్ అభినందించారు.

మామూలు విషయాలపై విభిన్న అభిప్రాయాలను వెలిబుచ్చడం కంటే దేశంలోని వివిధ ప్రాంతాలు ఎదుర్కొంటున్న నిర్దిష్ట మయిన సమస్యల గురించి ఈ ఎ. ఐ. సి. సి. సమావేశం చర్చిస్తే బాగుంటుందని డాక్టర్ సింగ్ అన్నారు.

దేశంలోని కొన్ని ప్రాంతాలలో శాంతి భద్రతల పరిస్థితి దిగజారిపోయినదని, నిరుద్యోగం పెరిగి పోతున్నదని వ్యవసాయదారులకు సంబంధించి పీటీ తీరును, విద్యుచ్ఛక్తి కొత్త ఆదాయాన్ని అంటే ఉన్నారుమని సమస్యలలోకి, అలాగులోపు వ్యత్యాసాలు అలాగే ఉన్నాయని, ఈ నిర్దిష్ట సమస్యల గురించి ఎ. ఐ. సి. సి. చర్చించాలని ఆయన కోరారు.

—:o:—

దక్షిణమండలం రంజీట్రోఫీ:

హైదరాబాద్ గెలిచే అవకాశం

బెంగుళూరు, డిశంబరు 6: ఇక్కడ హైదరాబాద్—మైసూరు మధ్య జరుగుతున్న దక్షిణ మండలం రంజీ ట్రాఫీ క్రికెట్ పోటీలో నేడు ఆట ముగిసే వేళకు హైదరాబాద్ జట్టు తన రెండవ ఇన్నింగ్స్‌లో 2 వికెట్లు నష్టానికి 70 పరుగులు చేసింది. ఈ జట్టు గెలుపొందాలి ఇంకా 48 పరుగులు అవసరం.

మైసూరుజట్టు రెండవఇన్నింగ్స్‌లో 113 పరుగులు సాధించింది. హైదరాబాద్ జట్టులోని జయసింహా ఒక్కడే టీ వేళకు 48 పరుగులకఆరు వికెట్లనిష్ట పరిచారు.

పార్టీ మార్పిడుల నిషేధం

10 వ తేదీన ప్రతిపక్షాలతో ప్రధాని చర్చలు

న్యూఢిల్లీ, డిశంబరు 6: రాజకీయపార్టీలకు చెందిన సభ్యులు పార్టీల మార్పిడులను నిషేధించడం విషయంపై ఆయా ప్రతిపక్ష నాయకులతో ప్రధానమంత్రి శ్రీమతి గాంధి 10వ తేదీన సమాలోచనలు జరుపుతారు.

విన్న పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి శ్రీ కొత్త రఘురామయ్య ఈ సంగతి లోకసభలో వెల్లడించారు. పార్టీ మార్పిడుల నిషేధానికి సంబంధించి తయారు చేసిన ముసాయిదా బిల్లును సభ్యులకు యీఉదయం అందజేయబడిందని కూడా ఆయన చెప్పారు.

అఖిల భారత రోడ్డు సంస్థ ఏర్పాటు

భారత రహదార్లమహాసభ అధ్యక్షుని సూచన

మద్రాసు, డిసెంబర్ 6: గ్రామీణ రోడ్డు సంస్థనొకదానిని ఏర్పాటు చేయాలని రోడ్డు అభివృద్ధి డైరెక్టర్ జనరల్ శ్రీ ఎస్. ఎస్. సిన్హా సూచించారు.

33 భారత రోడ్డు మహాసభలో అధ్యక్షోపన్యాసం యిస్తూ, యిటువంటి కేంద్ర సంస్థలవల గ్రామీణ ప్రాంతాలలో రోడ్లు అభివృద్ధికి అవసరమైన ఆర్థిక సహాయం లభ్యం కాగలదని ఆయన అన్నారు.

రోడ్లు అభివృద్ధికై కేటాయించిన మొత్తాలు సక్రమంగా వినియోగమయినట్లు చూడటానికీ, ప్రతి రాష్ట్రంలో రోడ్ల నిర్మాణ కార్యక్రమాన్ని అజమాయిషీ చేయడానికి యీ సంస్థ ఉపకరిస్తుంది. దేశంలో గల షుమారు 50 లక్షల గ్రామాలలోని ప్రజల పరిస్థితి మెరుగు పర్చటానికి యీ సంస్థ ఎంతో ఉపయోగకారి కాగలదు అని శ్రీ సిన్హా అన్నారు.

వ్యవసాయ విస్తరణం ఫలితంగా గ్రామీణ ప్రాంతాలలో మంచి రహదారులు వుండాలని, రవాణా సౌకర్యాలు పెంపొందాలనే కోర్కె బలమైనది. ఆహార ధాన్యాలను రవాణా చేయటానికి, నిమిమయ వస్తువులను తీసుకోవటానికి గ్రామీణులకు యీ రోడ్లు ఎంతో అవసరం. నిమిమయ వస్తువుల పుట్టుక పెరగాలంటే రైతులు వీటిని విరివిగా కొనుగోలు చేసే స్థితిలో వుండాలి అని ఆయన అన్నారు.

రహదారి యింజినీర్ల ప్రధాన సంస్థ అయిన రోడ్లు మహాసభ మూడవసారిగా మద్రాసులో జరుగుతుంది. తొలిగ 1945 లోను, 1953 లోను యీ మహాసభలు మద్రాసులో జరిగాయి.

1934 లో 73 మంది సభ్యులలో ప్రారంభమైన యీ సంస్థలో యిప్పుడు 2700 మంది సభ్యులు వున్నారు.

మహాసభకు తమిళనాడు గవర్నర్ ఉజ్జల్ సింగ్ ప్రారంభోత్సవం చేశారు. ఈ మహాసభలో 600 మంది రహదారి యింజినీర్లు పాల్గొంటున్నారు.

రోడ్డు ప్రమాదాలలో భారత్ అగ్రస్థానం

ఏటా రోడ్డు ప్రమాదాలలో మరణించే వారి సంఖ్య ప్రపంచంలోని మిగిలిన అన్ని దేశాలలో కంటే భారతలోనే ఎక్కువని శ్రీ సిన్హా తమ ప్రసంగంలో అన్నారు.

ఫ్రాన్స్, పశ్చిమ జర్మనీ, బ్రిటన్, అమెరికాలో 100 కి ఒక శతటం ప్రమాదాలికి లోనైతే, యీ సంఖ్య భారతలో నూటికి 8 గా వున్నది. అని ఆయన తమ ప్రసంగంలో అన్నారు.

—:o:—

లక్నోకు టెలిగ్రాఫ్ సదుపాయాలు విఫలం

నిజలింగప్ప ఫిర్యాదు

హైదరాబాద్, డిసెంబరు 6: లక్నోకు దేశంలోని ఇతర ప్రాంతాలకు మధ్య గల టెలికమ్యూనికేషన్ సదుపాయాలు నిన్న సాయంత్రం సుమారు ఒకగంట సేపు విఫలం కావడం గూర్చి కేంద్ర ప్రభుత్వం విచారణ జరిపించాలని సంస్థా కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ ఎస్. నిజలింగప్ప కోరారు.

ఎ. ఐ. సి. సి. సమావేశంలో రాజకీయ తీర్మానం పై చర్చ జరుగుతుండగా టెలికమ్యూనికేషన్ సదుపాయాలు దెబ్బతిని పోయినట్లు శ్రీ నిజలింగప్ప ప్రకటించారు. ప్రతినిధులు సిగ్గు, సిగ్గు అని కేకలువేశారు.

అహ్మదాబాదు, ఢిల్లీ సమావేశాలలోకూడ ఇలాగేజరిగిందనీ, ఇందుకు బాధ్యులెవరో తెలుసుకోవాలని శ్రీ నిజలింగప్ప అన్నారు.

అగ్రా సమావేశంలో టెలిగ్రాఫ్ సదుపాయాలు దెబ్బతిని పోవడం వల్లనే లక్నోకు దేశంలోని ఇతర ప్రాంతాలలో సంబంధం లేకుండా పోయిందంటని స్థానిక టెలిగ్రాఫ్ అధికారులు తెల్పారు.

—:o:—

మాజీ సంస్థానాధీశుల మండలి రాజకీయ సంస్థ కాదు

అధ్యక్షుని ప్రకటన

న్యూఢిల్లీ, డిసెంబరు 6: మాజీ సంస్థానాధీశుల మండలి రాజకీయ సంస్థ కాదనీ, యీ సంస్థ రాజకీయాలలో జోక్యం చేసుకొనదనీ సంస్థ అధ్యక్షుడు శ్రీ శ్రీరాం దారంగధర్ సింగ్ యిచ్చిన ప్రకటించారు.

ఆయన ఒక ప్రకటన చేస్తూ మాజీ సంస్థానాధీశుల మండలివారు ఖచ్చితంగా రాజకీయాలకు పాల్పడగలరని కొన్ని పత్రికలలో వస్తున్న వార్తలను దృష్టిలో ఉంచుకుని శ్రీ శ్రీరాం పై ప్రకటన చేశారని భావిస్తున్నారు.

ఆర్థిక తీర్మానం: ఎ.ఐ.సి.సి. చర్చ

(1 వ పేజీ తరువాయి)

పారిశ్రామికీకరణ జరగాలని శ్రీ పాటిల్ కోరారు. పారిశ్రమం అంటే సంపద పెంపుదల దానిని సమానంగా పంపిణీ చేయడమన్నారు.

అందువల్ల ఎట్టి నినాదంవల్ల సోషలిజం సాధ్యపడదనీ, ఉత్పత్తి పెంపుదలకు ప్రజల శక్తియుక్తులను మళ్ళించాలని ఆయనఅన్నారు.

సమాజ వనరుల కొరకు పూనా జపాన్ సాధించిన శీఘ్రప్రగతిని గురించి శ్రీ పాటిల్ ప్రస్తావించారు. ముడిసరకు దిగుమతి చేసుకొని జపాన్ 850 లక్షల టన్నుల ఉక్కు ఉత్పత్తి చేస్తుండగా దుక్కు ఇనుము సమృద్ధిగా గల భారత్‌లో 90 లక్షల టన్నుల మాత్రం ఉత్పత్తి అవుతోందన్నారు.

గత 20 సంవత్సరాలలోను దేశం కొంత ప్రగతిని సాధించినదని కాని అదే కాలంలో ఇతర దేశాలు సాధించిన ప్రగతి సాధించలేక పోయిందని, ఏ కొద్దిగా చైనా అభివృద్ధి జరిగినే కేంద్రంలోను, రాష్ట్రాలలోను సుస్థిర ప్రభుత్వాలు వుండడంవల్లనే అది జరిగిందని ఆయన అన్నారు. కాని 1967 సార్వత్రిక ఎన్నికల తరువాత అస్థిర పరిస్థితి ఏర్పడిందని శీఘ్ర ప్రగతి సాధనకు ఇది అనుకూలమైన పరిస్థితి కాదని తాను భావిస్తున్నానని ఆయన అన్నారు. దారిద్ర్యం, రోడిడితో పోరాటానికి అందరు సమిష్టిగా కృషి చేయడం అవసరమని తాను భావిస్తున్నా వన్నారు.

ఆర్థిక తీర్మానం

కాంగ్రెసుపార్టీ ఆమోదించిన దశాంశ కార్యక్రమంలో అతి ప్రధానమైన అంశం ప్రతి పౌరుడికి కనీస ప్రాథమిక అవసరాలను సమకూర్చటమనీ, 1964 లోనే చేసిన యీ వాగ్దానాన్ని అమలు పర్చటంలో వైఫల్యం పొందినందుకు కేంద్రాన్ని నిరసించాలనీ ఎ.ఐ.సి.సి. లో ప్రతిపాదించబడిన ఆర్థిక తీర్మానంలో కోరారు.

ముసాయిదా తీర్మానాన్ని వివరించే విధంగా చేతన వర్గ వ్యంగ్య చిత్రం ఒకదానిని ప్రదర్శించారు. తీర్మానంలో జత చేసిన ఆర్థిక క్లిష్ట స్థితి అనే పత్రానికి యీ వ్యంగ్య చిత్రాన్ని జతచేశారు.

1975కు గాని ప్రాథమిక అవసరాలు తీరవు అన్న ఒక అట్టను ప్రధాని ఒక రైతుకు చూపిస్తున్నట్లుగాను, దానికా రైతు అయితే సామాన్య మానవుల టి.వి., సామాన్యుని చిన్నకారు, ఇంకో సామాన్యుని ఎన్ను వృత్యాలుకూడా మాకు అభిష్టాయున్నవాట అంటున్నట్లుగా ఆ వ్యంగ్య చిత్రంలో ఉన్నది.

తీర్మాన పూర్తి పాఠం యీ క్రింది విధంగా ఉన్నది: "ఇటీవలి నెలలో, దేశంలో తీవ్ర స్థాయిలో ఆర్థిక పరిస్థితి దిగజారి పోతున్నందుకు సంస్థా కాంగ్రెసు ఎ.ఐ.సి.సి. అమితంగా విచారిస్తున్నది.

అత్యవసర వస్తువుల ధరలు విపరీతంగా పెరిగిపోయాయి. ఉత్పత్తిలో స్థబ్దత, ఇంకా తగ్గుదల నిరంతరం ఉంటూనే ఉన్నది. ఫలితంగా నిరుద్యోగం పెరిగిపోతుంది. ప్రజా జీవన ప్రమాణం ఇంకా తగ్గుముఖం పట్టింది. ఛిద్రితంగా చెప్పాలంటే తలసరి పెట్టుబడి ఆదాయం అయిదు సంవత్సరాల కంటే ఇప్పుడు తక్కువగా ఉంటున్నది. ధరల పెరుగుదల వలన, వెనుకబడిన ప్రాంతాలపై పరి ఆయిన శ్రద్ధ చూపవలసిన జాతీయ ఉత్పత్తుల పంపిణీ విచ్ఛిన్నమై ప్రజలకు యింకా కష్టాలు వచ్చిపడ్డాయి. ఎన్ని వాగ్దానాలు చేసినా, తమ వైఫల్యాన్ని కప్పిపుచ్చుకొనే మాటలు ఎన్ని చెప్పినా ప్రభుత్వం చేతగానితనం వలన యీ పరిస్థితి ఏర్పడింది.

"బడ్జెట్‌ముందువెల్లో అత్యవసరవస్తువుల ధరలు విశేషంగా పెరిగాయి. ఉత్పత్తి పెంచ గానికి ఉత్పాదకశక్తి విస్తరణం చేయడానికిగాను తమ చర్యలు తీసుకోకపోవటం చేత ధరలు ఇంకా పెరిగే సూచనలు కనపడుతున్నాయి. ఎస్మాలు, సూచనలు, మందులు, ఉక్కు, అల్యూమినియం వంటి అత్యవసర వస్తువుల లోటు ప్రతివారు అనుభవిస్తున్నారు. ప్రభుత్వం అమలరించే లోపభూయిష్టమైన విధానాల వలన, అత్యవసర వస్తువుల లోటు వలన ప్రధానంగా చిన్నతరహా పరిశ్రమలు పెద్ద నష్టానికి గురి అవుతున్నాయి.

అనిటికంటే పెద్ద సమస్య నిరుద్యోగం

"దేశాన్ని ఎదుర్కొనే సమస్యలన్నింటి లోకి పెద్దది నిరుద్యోగ సమస్య. వారానికి లక్షమంది చొప్పున నిరుద్యోగుల సంఖ్య పెరుగుతున్నది. వీరిలో ఎవరో కొందరికి మాత్రమే ఉద్యోగాలు లభించే ఆశ కొద్దిగా కనిపిస్తున్నది. నిజానికి సమీకృత ప్రభుత్వ రంగంలో ఉద్యోగావకాశాలు చాలా కొద్దిగా పెరుగుతాయంగా, ప్రయివేటురంగంలో ఈ అవకాశాలు సన్నగిల్లిపోతున్నాయి. ఉద్యోగావకాశాలపై ఒక అత్యవసర కార్యక్రమాన్ని చేపట్టకపోవటం ప్రభుత్వం గుణంలోగ కనపడుతున్నది. నిరుద్యోగ సమస్యను పరిష్కరించవలసిన ప్రభుత్వం, ఖర్చు తగ్గుదల పేరిట పశ్చాత్తు పశ్చాత్తు పథకాలు, పరిశ్రమ చేయులేనితనం, నిర్మాణాత్మక వైఖరి నెలకొని ఉండటం దురదృష్టకరం.

"ప్రణాళికను గ్రామీణ అభివృద్ధి కార్యక్రమాలకు, గ్రామీణ పరిశ్రమలో స్వయం నిర్మాణం కార్యక్రమాలకు అనువుగా పునర్వ్యవస్థీకరించాలని ఎ.ఐ.సి.సి. పునరుద్ఘాటిస్తున్నది. నీటిపారుదల, విద్యుత్ కార్యక్రమాలకు, ప్రణాళికలో విద్యుత్ అత్యధిక యివ్వాలని ఎ. ఐ. సి.సి కోరుతున్నది. ఇది ఇటువంటి తదితర కార్యక్రమాలు వలన నెంటనే ఉద్యోగావకాశాలు అధికం కావటమేగాక సమస్యలు కూడా పెరుగుతుంది.

ఆహార ధాన్యాల ఉత్పత్తిని పెంపొందించడంలో సమిష్టి కృషి, వ్యవసాయం కూలీలు తీవ్ర కృషి చేస్తున్నట్లయితే, ఉత్పత్తి తగ్గంలో ప్రమత్తరంగం వైఫల్యం ప్రత్యక్ష ఫలితాలే నిరుద్యోగం, ధరల పెరుగుదల సమస్యలకు కారణాలు. ప్రణాళిక ప్రారంభ దశ ఆర్థిక వ్యవస్థలో 40000 కోట్ల రూపాయలు జాతీయపెట్టుబడి పెట్టబడి పెట్టింది. ఈ పెట్టుబడులు సమగ్రంగా విస్తరించడంలోనే ప్రాముఖ్యంగా విఫలం చెంది పెట్టుబడి ఉత్పత్తి నిష్పత్తి తక్కువగా పుండడానికి దారితీసింది.

ఉదాహరణకు ప్రభుత్వ రంగంలో ఈ నిష్పత్తి 6:1గా వున్నది. అంటే ఆరు రూపాయలు పెట్టుబడి పెడితే ఏడాదికి 1 రూపాయి దిగుబడి అభిస్తోందన్నమాట.

ఈ నిష్పత్తిలో ఒక శాతం పెరిగినా మన జాతీయదాయం బాగా పెరుగుతుంది. పారిశ్రామికోత్పత్తి ఏడాదికి 5 శాతం పెరుగుతున్న ఎగుమతులు మాత్రం బాగా పెంపొందడం లేదు.

ప్రయివేటు రంగం పెట్టుబడి తక్కువగా వుండి, ప్రభుత్వ రంగం నిర్మాణం చాలా దైన్యస్థితిలో వున్నందున ఆశించిన పెరుగుదల లేదు సాధించే అలవు ఎక్కడా కనిపించడం లేదు. గందరగోళంతో కూడిన పారిశ్రామిక విధానం, కీలకమైన విషయాలపై పథకాలలో నిర్ణయాలు తీసుకోవడంలో ప్రభుత్వం ఆలస్యత, అభివృద్ధి కార్యక్రమాలలో తీవ్ర బాధ్యానికి దారి తీస్తున్నది.

ఉత్పత్తి పెంపుదల, వాణ్యత సాధన, ధరల అదుపు విషయంలో లోపభూయిష్టమైన ప్రభుత్వ విధానాల నీడనే ప్రయివేటురంగం తలదాచుకోలేదు. ఎరువుల ఉత్పత్తి లక్ష్యాల సాధన, నీరు, విద్యుచ్ఛక్తి సప్లయిలో వైఫల్యం భద్రత లాహిత్యపు పరిస్థితి వ్యవసాయోత్పత్తి పెంపుదలకు అడ్డు తగులుతున్నవి.

ప్రభుత్వం తాము రూపొందించిన పంచవర్ష ప్రణాళికలను అమలు జరపడంలోనే విఫలం కావడంవల్ల నిస్సహాయ చెలరేగి దేశ ప్రజాస్వామ్య వ్యవస్థకు ముప్పుఏర్పడుతున్నది. 1975నాటికి ప్రతిపౌరునికి మరుభికకనీసావసరాలు తీర్చగలమని ఏడు సంవత్సరాల క్రితం కాంగ్రెస్ ప్రజలకు హామీ ఇచ్చింది. దురదృష్టవశాత్తు ప్రభుత్వం 1964లో భువనేశ్వర్‌సభలో చేసిన ఈ వాగ్దానాన్ని, తర్వాత 1967 ఎన్నికల ప్రణాళికలోను దశసూత్ర కార్యక్రమంలోను దీనిని పునరుద్ఘాటించిన విషయాన్ని విస్మరించింది.

దేశంలో అన్ని ప్రాంతాలు తులనాత్మకంగా అభివృద్ధి చెందే విధంగా పరిశ్రమల వికేంద్రీకరణ ఆవశ్యకతను గురించి తగు శ్రద్ధ మాపడం జరగలేదు. సమాన ప్రాతిపదికపై కేంద్రం సహాయం చేసే విషయంలో కూడా కొన్ని అసమానాలు వ్యక్తం చేయబడుతున్నవి.

పారిశ్రామిక సంబంధాలు శీఘ్రగతిని క్షీణించడం కూడా ఆర్థిక వ్యవస్థ నిర్వహణలో లోపానికి మరొక విషాదకరమైన సూచన. గత సంవత్సరం పరిశ్రమలలో సమ్మెవల్ల పనిదినాల్లో కలిగిన నష్టం 1961 లో కంటే అధికంగా ఎక్కువ. ఈ ఏడాది లెక్కలుఅంతకంటే ఎక్కువగా వుండేట్టు కనిపిస్తున్నది. పారిశ్రామిక కార్మికులలో సత్సంబంధాలలేమి ఇది సూచిస్తున్నది.

మన అభివృద్ధి తొలి దశలో భూసంస్కరణలకు ఇవ్వబడిన ప్రాధాన్యత మరుగున పడినందుకు ఎ.ఐ.సి.సి. విచారం వ్యక్తంచేస్తున్నది. పనులలో లోపాన్ని కబుర్లతో భర్తీ చేయలేము. దున్నేవాడికేభూమి యాజమాన్యం వుండేట్టు చేయాలన్న కాంగ్రెస్ వాగ్దానాన్ని అమలు జరపడానికి ఎ. ఐ. సి. సి. తన కృతనిశ్చయతను పునరుద్ఘాటిస్తున్నది.

దేశంలో నిర్మదిన సంక్షోభానికి మనుషుల బాధ్యత కేంద్ర ప్రభుత్వం పైనే కలదని తీ

తిరుపతి దేవస్థానం సిబ్బందికి గృహాలు

మంత్రి శ్రీ రామలింగరాజు వివరణ

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, డిసెంబరు 6: కుప్పం—చిత్తూరు రోడ్డుపై రోడ్డు వంతెన మట్టాన్ని పెంపుదల చేసే ప్రతిపాదన ఏదీ లేదని నేడు శాసనసభలో ప్రశ్నోత్తరాల సమయంలో శ్రీ డి. వెంకటేశంకు ఉపముఖ్యమంత్రి శ్రీ జె. వి. నరసింగరావు చెప్పారు.

చతుర్థ పంచవర్ష ప్రణాళికలో ప్రణాళిక పరిమితి దృష్ట్యా దానిని చతుర్థ ప్రణాళికలో చేర్చడానికి వీలుపడదు.

రాష్ట్ర చతుర్థ ప్రణాళికలో శ్రీకాకుళం జిల్లా పాలకొండ—సీతం పేట రోడ్డుపై రెండు వంతెనల నిర్మాణం చేర్చబడుతుందని శ్రీ పరాంకుశంకు ఉపముఖ్యమంత్రి తెలియ జేశారు.

తాళ్లపాలెం వంతెన నిర్మాణం ఏని భారత సేవక్ సమాజుకు అప్పగించబడిందని శ్రీ బుచ్చి కృష్ణంరాజుకు ఉపముఖ్యమంత్రి సమాధానంగా చెప్పారు. కొంత భాగం పని చేసి అది ఇంకా సాగించలేక పోయింది. దానిని వదలివేయటం, కాంట్రాక్టును రద్దు చేశారు. తిరిగి టెండర్లు పిలిచారు. ఈలోగా కొంత పని డిపార్టుమెంటు వారు చేశారు. 1971 జూన్ ఆఖరుకు పూర్తి కాగలదని భావిస్తున్నారు.

1970 మార్చి 31వరకు వరంగల్ రీజనల్ ఇంజినీరింగ్ కళాశాలకు రాష్ట్ర ప్రభుత్వం, విశ్వవిద్యాలయాల విరాళాల సంఘం, కేంద్ర ప్రభుత్వం ప్రపంచ విజ్ఞాన పథకాల వారు రు 846700లు మొత్తం విడుదల చేశారని శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్యకు విద్యామంత్రి తరపున సమాధానం చెప్పుతూ సమాచార శాఖ మంత్రి శ్రీ ఎ. వాసుదేవరావు తెలియ జేశారు. అయిన ఖర్చు రు 8714517లు. ఈ మొత్తం సివిలా ఖర్చు. పెట్టుబడి ఖర్చు కోసంపిడదల చేసిన మొత్తం రు 1,77,79,922లు 1970 మార్చి 31 వరకు ఖర్చు రు 1,73,83,311. మొత్తం పెట్టుబడి ఖర్చు కోసం యిచ్చిన మొత్తం రు. 2,62,46,922లుఖర్చు రు2,60,978లు కళాశాల కోసం రాష్ట్ర ప్రభుత్వం స్వాధీన పరుచుకున్న భూమి ఖరీదు విషయంలో కోర్టు పరిహారాన్ని పెంచుతూ కోర్టు వారు తీర్పు చేసిన సందర్భంగా 1969లో రాష్ట్ర ప్రభుత్వం రు 360,000లు ఖర్చు పడిందని మంత్రి చెప్పారు.

రీజనల్ ఇంజినీరింగ్ కళాశాలను నిర్మించే సందర్భంలో కేంద్రంతో రాష్ట్ర ప్రభుత్వం చేసుకున్న ఒప్పందం ప్రకారం ప్రతి కళాశాలకు 250 ఎకరాల స్థలం కేటాయించి దాన్ని అభివృద్ధి పరచి రాష్ట్ర ప్రభుత్వం అప్పగిస్తే ఖర్చులు కూడా భరించాలి. స్థలం విలువలో 50 శాతం రాష్ట్ర ప్రభుత్వం భరించాలి. భూమిని సేకరించారు. ప్రజలకు పంపిణీ చేశారు.

ప్రభుత్వానికైన, భూమి అభివృద్ధికైన ఖర్చులో రాష్ట్ర భాగం యివ్వడం జరిగింది. ఇందులో పేట్ పెటి వారి పాటశాలలో 200 మంది విద్యార్థులు ఉండిరని నరసింహులు శ్రీ రాఘవరెడ్డిలకు శ్రీ వాసుదేవరావు చెప్పారు. హాస్టలు విద్యార్థుల సంఖ్య 97. వారు ఉండటానికి అవసరమైన ఖర్చును 1969—71 బడ్జెట్‌లో తేలాయించారు. ప్రస్తుత ఆర్థిక క్లిష్ట పరిస్థితి దృష్ట్యా పరిస్థితులకు అదనపు సిబ్బందిని చేసే విషయం పరిశీలించటానికి పరిశీలించలేదు. సిబ్బందిలో ఇద్దరుగురు శిక్షణ పొందినవారు, నలుగురు శిక్షణ పొందని వారు ఉన్నారు. నిధులు లభ్యతనుబట్టి అనుసరించి అందరు శిక్షణ పొందిన వారిని నియమించడానికి చర్యలు తీసుకుంటారు. లభ్యమయ్యే వసతి పైన విద్యార్థుల సంఖ్య పెంచడానికి చర్యల విషయం పరిశీలన జరుగుతుంది.

హైదరాబాద్ — సికింద్రాబాద్ లలో రూ. 18వేల ఆదాయం గల వర్గాల కుటుంబాల కంటే తగినంత మంది నివసిస్తున్న చోట డబు

ఎన్. సి. సి. డినోత్సవం సందర్భంలో గుంటూరులో జరిగిన పోటీలలో బెస్ట్ లెఫ్టు లైన్ డ్రిల్స్‌లో ప్రథమ బహుమతి పొందిన గుడివాడ ఎ. ఎస్. ఆర్. కాలేజి కేడెట్ల తరపున లెఫ్టినెంట్ ఎ. పి. చంద్రశేఖరరావు శ్రీ కొండవల్లి బ్రహ్మానందరెడ్డి (దాత) నుండి ట్రోఫీ అందుకుంటున్నదృశ్యం

పేదవర్గాలకు ఇతోధిక భద్రత

జీవిత భీమా సంస్థకలు గజేయాలని ప్రధాని పిలుపు: శతవార్షికోత్సవాలు ప్రారంభం

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 6: ఎటువంటి సాంఘిక భద్రత లేని లక్షలాది పేదలకు భద్రత కల్పించే కార్యక్రమాలను జీవితభీమా సంస్థ తయారు చేయాలని ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి విన్నవించారు.

భారత దేశంలో జీవితభీమా వ్యవస్థ శతవార్షికోత్సవాలకు విచ్చ ప్రధాని ప్రారంభోత్సవం చేస్తూ, జీవితంలో భద్రతకలిగిన వ్యక్తులే జీవితభీమా సంస్థ యిచ్చే అతి ధికంగా భద్రతసౌకర్యాలు పొందుతున్నారని అన్నారు.

జీవితభీమా సంస్థ స్థాపించ బడినప్పటి నుండి ఘనమైన కృషి చేసింది. అయితే యీ సంస్థ విశాలదృక్పథం కలిగి పేదలకు సహాయం చేసే చర్యలు తీసుకొనుటలో నిజమైన ప్రగతి సాధించినట్లు కాదు అని అవిడ అన్నారు.

పేదరికం మూలంగా యిటీవలి కాలంలో దేశంలో కనబడుతున్న సాంఘిక ఉద్రిక్తతలను గురించి ప్రధాని ప్రస్తావించి వీటిని తొలగించటానికి అవసరమైన కార్యక్రమాలు చేపట్టాలని కోరారు.

అంతకు ముందు జీవిత భీమా సంస్థ అధ్యక్షుడు శ్రీ టి. ఎ. పాయ్ ప్రసంగిస్తూ, సమాజంలోని బలహీన వర్గాలకు అదనపు ప్రీమియం చెల్లించు నిబంధనను తొలగిస్తున్నట్లు జీవితభీమా సంస్థ బోర్డు నిర్ణయాన్ని ప్రకటించారు. ఇకపై జీవితభీమా సంస్థ ఎక్కువ కుటుంబాలను భీమా పరిధి క్రిందికి తీసుకు రావటానికి ప్రయత్నించటమే కాకుండా వర్గాల భీమా, సామూహిక భీమా కార్యక్రమాలను కూడా అమలు చేయగలదని ఆయన పేర్కొన్నారు.

సమాజంలోని బలహీన వర్గాలకు లాభదాయకంగా వుండగల శతవార్షిక విధానాన్ని యీసంవత్సరం లోగా తమ సంస్థ ప్రకటిస్తుందని ఆయన పేర్కొన్నారు.

బొంబాయిలో ఒకపెద్ద వ్యక్తి ఏర్పాటుకు తోడ్పడాలని, పెట్టుదారులు అదనపు ప్రీమియం చెల్లించే పద్ధతిని ప్రయోగాత్మకంగా ఆరోగ్య భీమా పథకాన్ని ఒకటి ప్రవేశపెట్టాలని జీవిత భీమా సంస్థ తలపెట్టిందని శ్రీ పాయ్ తెల్పారు.

గత పంద సంవత్సరాలలో దేశంలో జీవిత భీమా సాధించిన ప్రగతిని సమీక్షిస్తూ, 54 కోట్ల జనాభాలో 75 లక్షల మంది మాత్రమే జీవితభీమా చేయించుకున్నారని, దీనినిబట్టి భీమా సంస్థ మరింత చైతన్యవంతమైన పాత్ర నిర్వహించవలసి ఉన్నట్లు స్పష్టమవుతోందని ఆయన తెల్పారు.

ఢిల్లీ చీఫ్ ఎగ్జిక్యూటివ్ కన్సల్టెంట్ శ్రీ వి. కె. నుల్వాత్రా ప్రసంగిస్తూ, గృహ వసతి సమస్య పరిష్కారానికి భీమా సంస్థ ఇతోధికంగా తోడ్పడ గలదన్న ఆశాభావాన్ని వ్యక్తంచేశారు. ఆ సంస్థ ముందు తన సిబ్బందికి పక్కా లేని బుణాలు ఇచ్చి సొంత ఇళ్లు నిర్మించుకోవడానికి వారిని ప్రోత్సహించాలన్నారు.

సభకు హాజరైన వారిలో కేంద్ర ఆర్థిక మంత్రి శ్రీ వై. బి. చవాన్ కూడా ఉన్నారు.

గృహ నిర్మాణ పథకాలకు ఇతోధికంగా పెట్టుబడులు

జీవిత భీమాసంస్థకు ఆంధ్రప్రదేశ్ గవర్నర్ శ్రీ ఖండూభాయ్ దేశాయ్ సూచన

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, డిసెంబరు 6: జీవితభీమా అనేది నిర్బంధ మయిన పొదుపు అని, దీనిని ప్రోత్సహించవలసి ఉన్నదని, భీమా అనేది పరస్పర నిర్వహణ వ్యవస్థ కాబట్టి ప్రతి దానిని భీమా చేసే సమయం రాగలదని ఆంధ్రప్రదేశ్ గవర్నర్ శ్రీ ఖండూభాయ్ దేశాయ్ పేర్కొన్నారు.

భారతీయ జీవిత భీమా శతవార్షికోత్సవాలకు గాంధి భవన్‌లో శ్రీ దేశాయ్ విత్త సాయ కార్యాలం ప్రారంభోత్సవం చేశారు. ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ విశ్వవిద్యాలయం ఉపాధ్యక్షుడు శ్రీ ఎ. పుల్లారెడ్డి సభకు అధ్యక్షత వహించారు.

శ్రీ ఖండూభాయ్ దేశాయ్ మాట్లాడుతూ భీమా వ్యాపారం జాతీయం చేసి 14 సంవత్సరాల తర్వాత పటపుక్షంలా పెరిగిందని, 1970 మార్చి 31 నాటికి రూ 6300 కోట్ల మొత్తంలో కోట్ల్లర పాలసీలు అమలులో ఉన్నాయని అన్నారు.

జీవితభీమా సంస్థ తన నిధులను ఎక్కువగా ప్రభుత్వ రంగంలోనే వినియోగిస్తున్నదని, ఆయన చెప్పారు.

గృహ నిర్మాణ పథకాలలో ఎక్కువగా పెట్టుబడి పెట్టవలసిందిగా ఆయన సలహా ఇచ్చారు. దీనివల్ల మంచి ప్రతిఫలం లభించగలదని ఆయన చెప్పారు.

రెండేండ్లకు ఒకసారి బదులు ఏటా బోనస్ ప్రకటించాలని, దీనివల్ల ప్రజలకుమంచి ప్రోత్సాహం లభించ గలదని కూడా ఆయన సూచించారు.

శ్రీ పుల్లారెడ్డి అధ్యక్షోపన్యాసమిస్తూ, శత వార్షికోత్సవం అనేది సుభగవ రంగ సంఘటన అని, పటపుక్షంలా పెరిగిన జీవితభీమా సంస్థ విషయంలో ఈ ఉత్సవానికి మరింత ప్రాముఖ్యం ఉన్నదని అన్నారు. ఎల్. ఐ. సి. సొమ్ముతో ఎక్కువ భాగాన్ని ప్రస్తుతం జాతీయ పునర్నిర్మాణ కార్యక్రమాలలో నియోగిస్తున్నారని ఆయన చెప్పారు.

ఎల్. ఐ. సి. హైదరాబాద్ డివిజనల్ మేనేజర్ శ్రీ ఎస్. ఎస్. శివం ప్రసంగిస్తూ, 1956లో జీవితభీమా సంస్థ ఏర్పడిన తర్వాత భీమా వ్యాపారం రికార్డు స్థాయిలో పురోగతిని సాధించిందని అన్నారు.

గ్రామీణ విద్యుదీకరణ పతిఫలం పరిమితి తగ్గదు

శాసనసభలో మంత్రి స్పష్టీకరణ

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, డిసెంబర్ 6: గ్రామీణ విద్యుదీకరణ పథకాలు మొదట్లోనే పరిమితమైనందు వలన దీనికి 12.5 శాతం రాయితీ అదనపు ప్రయోజనం ప్రస్తుతం పరిమితం కావలసి వుంటుందని, మొదటిదశ ప్రణాళికలో ఎక్కువ మంది ప్రజలు ఈ పథకాలలో పాల్గొనటం వల్ల ఆ ప్రయోజనాన్ని పొందగలిగారని శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య అన్నారు.

గ్రామీణ విద్యుదీకరణ విషయంలో సీమాంధ్ర, తెలంగాణ ప్రాంతాల పరిస్థితి ప్రభుత్వ విధానంలో మార్పు రావటానికి రాష్ట్రంలో అనేక వేల గ్రామాలలో విద్యుత్ సరఫరా లేకుండా పోతుందని ప్రభుత్వ ప్రతిపక్ష సభ్యులు హెచ్చరించారు.

శ్రీ కృష్ణమూర్తి నాయుడు మాట్లాడుతూ, ప్రస్తుతం ప్రభుత్వం నిర్ణయించిన రాయితీ పరిమితిని 12.5 శాతం నుంచి 18 శాతంకు పెంచవలసి దక్షిణ విద్యుచ్ఛక్తి మండలం వారు కోరారు అని, అలా చేయని పక్షంలో విద్యుత్ పథకాలు లాభదాయకంగా వుండవని చెప్పారని అయినప్పటికీ ప్రభుత్వం ప్రతిపాదించిన శాతాన్ని పెంచలేదని వివరించారు. విద్యుదీకరణ ఖర్చులు చాలా పెరిగిపోయినవని, సభ్యులు ఈ విషయాన్ని కూడా పరిశీలించాలని ఆయన అన్నారు.

అంతకు ముందు శ్రీ టి. సి. రాజన్ ప్రభుత్వులు అడిగిన ప్రశ్నకు జవాబు చెబుతూ విద్యుదీకరణ ప్రమాణాన్ని 12.5 శాతం నుంచి 8 శాతంకు తగ్గించవలసిందిగా రాయలసీమ ప్రణాళిక, అభివృద్ధిమండలి వారు ఏకగ్రీవంగా చేసిన తీర్మానం ప్రభుత్వానికి అందిందని మంత్రి తెలిపారు.

అయితే విద్యుదీకరణ ఖర్చులు విపరీతంగా పెరిగినందున యీ ప్రతిఫలం శాతాన్ని తగ్గించడం సాధ్యం కాదని, శ్రీ కృష్ణమూర్తి నాయుడు అన్నారు.

రాయలసీమ గ్రామాల విషయంలో ఈ నిబంధనను సడలించి కొన్ని రాయితీలు కల్పించాలని కొత్త కాంగ్రెస్ సభ్యులు శ్రీయుతులు శ్రీ రంగయ్య చెట్టి, అంజన్ రెడ్డి, జి. తిమ్మారెడ్డి కోరారు.

వరంగల్ జిల్లాలో ఈ ఏడాది విద్యుదీకరణ జరగవలసి వున్న అనేక వందల గ్రామాలకు ప్రభుత్వ నిబంధన కారణంగా విద్యుచ్ఛక్తి లేకుండా పోయిందని, ప్రతిఫలం తగ్గిస్తే తప్ప ఈ గ్రామాలు విద్యుదీకరణకు నోచుకోవని శ్రీ టి. అంజన్ రెడ్డి అన్నారు.

మంత్రి సమాధానం చెబుతూ, రాష్ట్రములో విద్యుదీకరణ కాని గ్రామాలు యింకా 20 వేల పైకు వున్నాయని, కాబట్టి లాభదాయకంగా వుండే యితర గ్రామాలను

8 వ తరగతి పబ్లిక్ పరీక్ష

హైదరాబాద్, డిసెంబరు 6: 8 వ తరగతి తప్పిన అభ్యర్థులకు ఈ నెల 29 నుంచి 31 వరకు పబ్లిక్ పరీక్ష జరుగుతుంది. పరీక్షకు వారం రోజులకు ముందు హాల్ టిక్కెట్లు ఇస్తారు.

శ్రీనివాస్ ట్రేడింగ్ కార్పొరేషన్ (రిజిస్టరు తీసుకున్నవి)

సాహిత్య పోటీ నెం 7 కి సొల్యూషన్

(1) పరిణామం (2) మిత్రులు (3) [illegible] (4) అభ్యర్థించి (5) [illegible] (6) నిశ్శబ్దమైన ఆలోచన (7) అనుకరించకూడదు (8) దారులు (9) [illegible] (10) సత్యాన్ని. ఈ క్రింది పుస్తకములనుండి పై వాక్యములు తీసికొనబడినవి. (1) జీవనకళలు: సుమంత (2) ఆసక్తి అస్మదీయం: మాదిరెడ్డి సులోచన (3) శోభకృత: అతిక పూడి [కొడూరి] కవులయ్యదేవి (4) రాగి కస్తూరి: పి. చిట్టిబాబు (5) నవ్వవద్దు: అరుణ (6) సంపెంగలు: [illegible] జలు: ఎ. రామకృష్ణారావు.

ముఖ్య గమనిక: అలీ కరెక్టు రు. 12,500 బహుమతి. విజయవాడ కైలాస్ ఉద్యోగి గెలుచుకున్నారు. సాహిత్య పోటీ నెం. 8 లో పాల్గొని రు. 18000 గెలుపొందండి. వివరాలకు ఆంధ్రపత్రిక క్విజ్ 16—12—70, ఆంధ్రపత్రిక క్విజ్ 11—12—70 చూడండి. లేదా నేడే ఉచిత కూపనుకు వ్రాయండి. బహుమతి తేది 16—12—70, ఫలితములు 20—12—70.

SIEMENS

లాంకే ఎప్పుడు విడి పోతే గొలుసు అప్పుడే తెగి పోతుంది
ఒక యంత్రం చెడి పోతే చాలు పంపింగ్ సెట్ అంతా పాడవుతుంది

పంపింగ్ సెట్ మరియు దానిని పనిచేయించి, సంరక్షించే అన్ని భాగాలు సక్రమంగా బాగుగా కలిసి పనిచేయుటకొరకు ఒక దానితో నొకటి సమన్వయపరుప బడాలి.

పంపింగ్ సెట్ కోసం వలయు అన్ని యంత్రాలూ—పంపు, మీటరు, స్టార్టరు, స్విచ్‌ఫ్యూజ్ యూనిట్ మరియు వాటిని కలిపే ట్రాపొడర్ కేబుల్ గూడా, ఒకే టెక్నిక్‌చే తయారుచేయబడి సమకూర్చబడినవి-భారతదేశంలో ఒక్క సీమెన్స్ కంపెనీ వారిచే మాత్రమే.

సీమెన్స్ పంపింగ్ సెట్ కొనండి. నిరాటంకమైన సేవను పొందండి.

సీమెన్స్ ఇండియా లిమిటెడ్
అహమ్మదాబాద్ • బెంగుళూరు • బొంబాయి • కలకత్తా
హైద్రాబాదు • ఢిల్లీ • మద్రాసు • న్యూ ఢిల్లీ



Bensons/5931 Tel

అనుమతి పొందిన డీలర్లు:
భోనగిరి: రవీంద్ర & రవీంద్ర, చీరాల: యునైటెడ్ ఎలక్ట్రిక్ ఏజన్సీస్, హిందూపూరు: సాయి ఏజెన్సీస్, కాకినాడ: చౌదరి ఎగ్రికల్చరల్ ఏజన్సీస్, మార్టేరుపేట: యునైటెడ్ ఎలక్ట్రిక్ ట్రేడింగ్ కార్పొరేషన్, నంద్యాల: ప్రభాకర్ ఎలక్ట్రికల్స్, నరసన్నపేట: టి. వి. కె. బ్రదర్స్, నిడదవోలు: శ్రీ వేణుగోపాల ఇంజనీరింగ్ కో, నిజామాబాద్: అశోక్ ఆటోమొబైల్స్, ఒంగోలు: ఆంధ్ర ట్రేడింగ్ కో, రాజమండ్రి: చౌదరి ఎగ్రికల్చరల్ ఏజన్సీస్, సికింద్రాబాద్: ఇంజనీరింగ్ సేల్స్ & సర్వీస్ కార్పొరేషన్ ప్రైవేట్ & కో లిమిటెడ్, సిద్దిపేట: వెంకటేశ్వర ఇంజనీరింగ్ కో, తిరుపతి: యునైటెడ్ ఎలక్ట్రికల్స్ కో, విజయవాడ: శ్రీ గురుదత్తా ఎలక్ట్రికల్స్, విజయనగరం: ది సన్ ఇంజనీరింగ్ కంపెనీ.

జీవితభీమా చేయని ప్రధానమంత్రి

[illegible] డిసెంబరు 6: తమకు [illegible] సమయంలో తన భర్త హీరోలాగాంధి [illegible] ఉండేవారని ప్రధానమంత్రి [illegible] నేడు జీవిత భీమా ఉత్సవ సభలో [illegible] జీవితభీమా చేయలేదన్నారు.

ఆర్థిక మంత్రి శ్రీ చవాన్‌కు కూడా జీవితభీమా వారసి లేదని తెలుస్తున్నదని తమ పక్కన నిలబడి శ్రీ చవాన్‌ను చూస్తూ ఆమె అన్నారు.

తమ తాతగారికి భీమా వ్యాపారంలో సంబంధం ఉండేదని లక్ష్మి ఇన్సూరెన్సు కంపెనీ అధ్యక్షులుగా ఉండేవారని అన్నారు.

పార్లమెంటు భద్రత్వంపట్ల మక్కువ

న్యూఢిల్లీ, డిసెంబరు 6: ప్రజాస్వామ్యానికి పెద్ద బెదిరింపు ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి కాదని, పార్లమెంటు సభ్యులకు పార్లమెంటుపట్ల భద్రత్వంపట్ల మక్కువయే పెద్ద బెదిరింపు అని శ్రీ హెచ్. సి. కాండే అభివర్ణించారు.

ఈ సంక్షుభిత సమయంలో పార్లమెంటులో శ్రీమతి ఇందిరాగాంధి ఏకాంతపరిస్థితిని [illegible] ఆమె [illegible] గం సమస్యదని ఆయన అన్నారు.

లెఫ్టినెంట్ జనరల్ హర్షప్రసాద్

న్యూఢిల్లీ, డిసెంబర్ 6: సైనిక సిబ్బంది శాఖ ప్రధాన కార్యదర్శిగా లెఫ్టినెంట్ జనరల్ హర్షప్రసాద్ [illegible] నారు.

టివియస్‌వారి బాడీనిర్మాణపు సంస్థ వారి నైపుణ్యపు లాభాలను కలిగించి-సరసమైన ధరలకు మంచి బాడీలను నిర్మిస్తారు-మీకు



టివియస్‌తో మేము సంవత్సరానికి 1000 బండ్లకు బాడీలను నిర్మిస్తాము. మా 45 సంవత్సరముల కల్పనాపూర్వకమైన బాడీ నిర్మాణపు అనుభవంలో కొనుగోలుదారుల అవసరాలకు అనుగుణ్యంగా బాడీలను నిర్మించడంలో నైపుణ్యాన్ని సంపాదించాము. మా పరిశోధన అనుభవములవలన అతి పొదుపుగా పనిచేసే విధానమును నేర్చుకోగలిగాము.

టివియస్‌లో మేము ఉపయోగించే వస్తుసామగ్రికి, పనికి జాగరూకత వహిస్తాము కర్ర పంగిపోకుండా ఊరపెట్టి బాగా విధానింపబడిన కర్రనే వినియోగిస్తాము. తుప్పు నిరోధకముగా నుండుటకు ఉక్కు రేకులను చేయి పాస్పేటు చేస్తాము. ప్రతి బండికూడా ఇచ్చేముందు లచ్చిపట్టకు మన్నికకు పరీక్షకావింపబడుతుంది. ప్రత్యేక అభివృద్ధి విభాగము ప్రత్యేక అవసరాలకు బాడీలను నిర్మిస్తుంది—డిజైనులను ఎప్పటికప్పుడు మార్చుటకు నిర్మాణక సమస్యలను పరిశోధిస్తూంటుంది.

టివియస్ బండ్ల బాడీలు తేలికగా వుండి ఇంధనపు ఖర్చులు తగ్గిస్తాయి. దిట్టంగావుండి కిక్కారోడ్లమీద పాకులను కుదుపులను తట్టుకొనేట్టు వుంటాయి పిల్లబాడీ బాగా మన్నుతాయి.

టివియస్‌ను మీరు విశ్వసించవచ్చు
భారతదేశపు బాడీ నిర్మాణపు సంస్థలలో పెద్దది.

సుందరమ్ ఇండస్ట్రీస్ ప్రైవేట్ లిమిటెడ్, మదురై
(టివియస్ కంపెనీలకు చెందిన అంగసంస్థ)







మాట టివియస్‌ను విశ్వసించగలరు

81/6089

రాజకీయ తీర్మానానికి యు.పి. గుజరాత్ సభ్యుల ప్రతిఘటన

జనసంఘం, స్వతంత్రపార్టీలతో పొత్తు 'అవకాశవాదం' కాగలదని

ఎ. ఐ. సి. సి. చర్చలో విమర్శ

నెహ్రూనగర్, డిసెంబరు 6:

ఇతర ప్రజాస్వామ్య పార్టీలతో సంస్థా కాంగ్రెసు ఎన్నికల ఎర్దుబాట్లు, కలసి పనిచేసే ఏర్పాట్లు చేసుకోవాలన్న ప్రతిపాదన నిన్న సాయంత్రం జరిగిన ఎ. ఐ. సి. సి. సమావేశంలో పెక్కుమంది సభ్యుల విమర్శలకు గురిఅయింది.

అధికార రాజకీయ తీర్మానంపై సుదీర్ఘమైన చర్చ జరిగింది. ఈ తీర్మానానికి 50 సవరణలు వచ్చాయంటే చర్చ ఇంకా కొనసాగుతున్నది.

ఉత్తరప్రదేశ్, గుజరాత్‌లకుచెందిన ప్రముఖ సభ్యులు పెక్కుమందిపైన సవరణలు ప్రతిపాదించారు.

ఎన్నికలపర్దుబాట్లుగాని, కలసి పనిచేసే ఏర్పాట్లుగాని ప్రజాస్వామ్య, లౌకిక, సామ్యవాద పార్టీలతో మాత్రమే చేసుకోవాలని, జనసంఘం, స్వతంత్ర పార్టీలతో ఎలాంటి పొత్తు పనికిరాదని వీరుతమసవరణలలో గట్టిగాకోరారు.

